

సాక్షి 24|7
ప్రకాశం
బుధవారం 23-8-2017

రండిరా.. దమ్ముంటే కాల్చండి..
అంటూ బ్రిటిష్ పాలకుల తుపాకీలకు
రొమ్ము చూపిన వీరుడు..
భరతమాత ముద్దు బిడ్డ..
ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి
టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి
సందర్భంగా ప్రత్యేక కథనం.

- సెంటర్‌స్ప్రెడ్‌లో..





నీలాకాశం అరుణవర్ణ శోభితమైంది. హరివిల్లులా నింగికి అందం తెచ్చింది. సూర్యాస్తమయ వేళ భూమ్యాకాశాల మధ్య ఎర్రని తివాచీ పరిచినట్టు ఒంగోలు నగరవాసుల మదిని దోచింది. మంగళవారం సాయంత్రం 6.30 గంటల సమయాన సీతారామపురం ప్రాంతంలో ఆకాశం ఇలా వర్ణరంజితమై సుందర దృశ్యాన్ని ఆవిష్కరించింది.

– ఎం.ప్రసాద్, సాక్షి ఫోటోగ్రాఫర్, ఒంగోలు

- మరిన్ని చిత్రాలు సెంటర్‌స్ప్రెడ్‌లో..

ఆర్డర్.. ఆర్డర్!

- కృష్ణంరాజు చెరువు పరిరక్షణకు చర్యలు తీసుకోండి
- జిల్లా రెవెన్యూ అధికారులకు హైకోర్టు ఆదేశం
- నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌కు స్పష్టీకరణ
- దేవరపల్లి ఘటనపై విచారణ రెండు వారాలకు వాయిదా

సాక్షి, హైదరాబాద్ :



ప్రకాశం జిల్లా పర్చూరు మండలం, దేవరపల్లి గ్రామంలోని కృష్ణంరాజు చెరువు (పెద్ద చెరువు) సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూశాఖ అధికారులను, గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఉమ్మడి హైకోర్టు మంగళవారం ఆదేశించింది. ఈ చెరువు పరిరక్షణకు తీసుకున్న చర్యలు.. చెరువు ఆక్రమణలు తదితర వివరాలతో నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్, పంచాయతీ కార్యదర్శిని ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు తాత్కాలిక

- మిగతా 2లో ▶



- రెవెన్యూ శాఖలో పెద్దఎత్తున ఉద్యోగోన్నతులు
- ఒకేసారి 39 మంది జూనియర్ అసిస్టెంట్లకు ఆర్ఐలుగా ప్రమోషన్
- మూడేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న ఫైల్‌కు కదలిక
- నేడు పదోన్నతులు పొందిన వారికి కౌన్సెలింగ్

ప్రమోషన్ల పండుగ

వినాయక చవితికి రెండురోజుల ముందే జిల్లాలోని రెవెన్యూ శాఖలో ప్రమోషన్ల పండుగొచ్చింది. మూడేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ఫైల్‌కు ఎట్టకేలకు మోక్షం కలిగింది. దీంతో ఒకేసారి 39 మంది జూనియర్ అసిస్టెంట్లు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లుగా ఉద్యోగోన్నతి పొందనున్నారు. ఈ ప్రమోషన్ల ఫైల్‌ను జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ప్రభాకరరెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్‌కు పంపించగా వెంటనే స్పందించిన ఆయన ఈ ప్రక్రియకు ఆమోదం తెలిపారు. నేడు పోస్టింగ్‌లకు సంబంధించిన కౌన్సెలింగ్ కూడా నిర్వహించనున్నట్టు ప్రకటించారు. దీంతో ఆలస్యంగానైనా తమ కల నెరవేరబోతోందని జూనియర్ అసిస్టెంట్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఒంగోలు టౌన్ :

జిల్లాలోని రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న 39 మంది రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతులు పొందేందుకు అర్హత కలిగి ఉన్నప్పటికీ మూడేళ్లకు పైగా నిలిచిపోయింది. దాంతో వారంతా మూడేళ్లకు పైగా సర్వీసును కూడా కోల్పోయారు. తమకు జరుగుతున్న అన్యాయం గురించి అప్పటి జిల్లా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఫలితం కనిపించలేదు. రెవెన్యూ శాఖలో తమ పై క్యాడర్‌లో ఉన్నవారు ప్రమోషన్లు పొందుతుంటే వాటికి సంబంధించిన పోస్టింగ్ ఆర్డర్ల ప్రక్రియను నిర్వహిస్తూ లోలోపల బాధపడటం తప్పితే వారు ఏమి చేయలేకపోయారు. ఒకవైపు సీనియారిటీ కోల్పోతుండటం, ఇంకోవైపు ప్రమోషన్‌కు అర్హత కలిగినప్పటికీ అదే సీటులో పనిచేస్తుండటంతో వారు తీవ్ర మనోవేదనకు గురవుతూ వచ్చారు.

రెవెన్యూ గ్రీవెన్స్‌తో వెలుగులోకి..

ఈ క్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ప్రభాకరరెడ్డి

- మిగతా 2లో ▶

ఆర్డర్.. ఆర్డర్!

మొదటి పేజీ తరువాయి



దేవరపల్లిలోని దళితులు సాగుచేసుకుంటున్న భూముల్లో తవ్వకాలు (ఫైల్)

ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ జె.ఉమాదేవిలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. దేవరపల్లి గ్రామంలో 39.37 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పెద్ద చెరువు భూములను ఆక్రమించుకుని పలువురు సాగు చేసుకుంటున్నా, అధికారులు పట్టించుకోవడం లేదని, ఈ చెరువు పరిరక్షణకు తగిన చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలంటూ స్థానిక ఎంపీటీసీ గండు సుబ్బారావు హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై మంగళవారం ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది ఎన్.శ్రీధర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, చెరువు భూములు కబ్జాలకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇటీవలే లక్షలు వెచ్చించి చెరువు కట్టను బలోపేతం చేశారని, ఆక్రమణదారులు మళ్లీ దానిని చదును చేసి సాగు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన కోర్టుకు నివేదించారు. గ్రామానికి తాగునీరు అందించేందుకు ఈ చెరువే ప్రధాన ఆధారమని ఆయన తెలిపారు. చెరువును ఆక్రమించుకుని వ్యవసాయం చేస్తున్న ఆక్రమణదారులను ఖాళీ చేయించాలని గ్రామస్తులందరూ తీర్మానించారని, ఈ నేపథ్యంలో తహసీల్దార్ చర్యలు తీసుకున్నారని వివరించారు. దీనిపై ఆక్రమణదారులు హైకోర్టును ఆశ్రయించారని, అయితే హైకోర్టు ఎటువంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేదన్నారు. వాదనలు విన్న ధర్మాసనం, చెరువు పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించింది. తీసుకున్న చర్యలు, ఆక్రమణలకు సంబంధించి పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి, జిల్లా కలెక్టర్‌ను ఆదేశిస్తూ విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

ప్రమోషన్ల పండుగ

మొదటి పేజీ తరువాయి

ఇటీవల జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై తన ఛాంబర్‌లో గ్రీవెన్స్ నిర్వహించారు. తొలిసారిగా నిర్వహించిన రెవెన్యూ గ్రీవెన్స్‌లో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు వచ్చాయి. వాటిలో జూనియర్ అసిస్టెంట్ల ప్రమోషన్ల ప్రక్రియ కూడా ఉంది. అర్హత పొందినప్పటికీ అప్పటి ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో తాము కీలకమైన పదోన్నతులకు దూరమయ్యామని జూనియర్ అసిస్టెంట్లు పలువురు రెవెన్యూ గ్రీవెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ప్రభాకరరెడ్డి పదోన్నతుల ప్రక్రియకు సంబంధించి నిలిచిపోయిన ఫైల్‌ను తెప్పించుకున్నారు. యుద్ధప్రాతిపదికన దానికి సంబంధించిన ప్రక్రియ పూర్తిచేసి ఈ ప్రమోషన్ల ఫైల్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్ ఆమోదం కోసం పంపించారు. వెంటనే ఆయన స్పందించిన కలెక్టర్ ప్రమోషన్ల ప్రక్రియకు ఆమోదం తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లోని డీఆర్‌ఓ ఛాంబర్‌లో పోస్టింగ్‌లకు సంబంధించి కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లుగా ఉద్యోగోన్నతి లభించిన వారికి ఇప్పటికే సమాచారం అందించారు. ఈ మేరకు మంగళవారం సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లకు కలెక్టరేట్ నుంచి మెయిల్ పెట్టారు.

రిమ్స్‌లో థలసీమియా వార్డు ప్రారంభం

ఒంగోలు సెంట్రల్: ఒంగోలు రిమ్స్ వైద్యశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన థలసీమియా వార్డును రిమ్స్ డైరక్టర్ డాక్టర్ వల్లీశ్వరి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరక్టర్ మాట్లాడుతూ థలసీమియా వ్యాధిగ్రస్తులకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వైద్య చికిత్సలను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 30 మంది వరకూ వైద్య చికిత్సలను అందిస్తామన్నారు. డాక్టర్ రాజేశ్వరరావు, రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

పింఛను కోసం వికలాంగులయ్యారు

- నకిలీ సర్టిఫికెట్లతో లబ్ధిదారుల ఎంపిక
- ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.5 వేలు వసూలు
- ఆధార్ కార్డుల్లో వయసు మార్చిన దళారులు
- అర్హులకు అందని సంక్షేమ ఫలాలు

అర్ధవీడు :

మహాభారతంలోని విరాటపర్వంలో అర్జునుడు కార్యసిద్ధి కోసం బృహన్నలగా మారితే పింఛన్ల కోసం జిల్లాలో కొందరు వికలాంగులుగా మారారు. లేని వైకల్యాన్ని ఉన్నట్టు నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి, పింఛను సొమ్ము కాజేస్తున్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాల ఫలాలు అందకుండా చేస్తున్నారు. ఈ ప్రక్రియలో అధికార పార్టీ నాయకులు, వారి అనుచరులో ముఖ్య పాత్రధారులుగా వ్యవహరిస్తున్నారు.

అర్ధవీడు మండలంలో రెండునెలల క్రితం 119 పెన్షన్లు మంజూరయ్యాయి. గ్రామ పంచాయతీలకు దామాషా ప్రకారం పెన్షన్లు కేటాయించకుండా స్థానిక ఎమ్మెల్యే చెప్పిన పంచాయతీలకు ఇష్టానుసారంగా కేటాయించారు. గ్రామసభ నిర్వహణ ద్వారా జనాభా ప్రాతిపదికన లబ్ధిదారులను ఎంపిక చేయకుండా అధికార పార్టీ అండదండలతో తమకు అనుకూలమైన వారికి అధికారులు పెన్షన్లు మంజూరు చేశారు. కొత్తగా టీడీపీలో చేరిన నాయకులు వారి అనుచరులకు నకిలీ మెడికల్ సర్టిఫికెట్లు తెచ్చి అందరు వికలాంగులుగా సృష్టించి పెన్షన్లు మంజూరు చేయించారు.

బోగోలులో ఎంపీపీ చెప్పిన వారికే పెన్షన్లు..

మండలంలో చిన్న పంచాయతీ అయిన బోగోలు ఎంపీపీ స్వగ్రామం కావడంతో ఎక్కువ పెన్షన్లు కేటాయించుకొన్నారు. 20 పెన్షన్లు మంజూరు కాగా అందులో ఎనిమిది మంది చెవిటి వారిగా మెడికల్ సర్టిఫికెట్లు సృష్టించారు. వారికి పెన్షన్లు మంజూరు చేశారు. మండలంలోని 15 పంచాయతీలకు గాను అర్ధవీడు-10, బొల్లుపల్లె-8, పాపినేనిపల్లె-9, అయ్యవారిపల్లె-4, పెద్దకందుకూరు-8, నాగులవరం-7, మొహిద్దీన్‌పురం-9, వెలగలపాయ-13, మాగుటూరు-8, యాచవరం-9, రంగాపురం-5, గన్నెపల్లె-5, కాకర్ల-4 పింఛన్లు మంజూరు చేశారు. ఒక్క బోగోలులో మాత్రం 20 పెన్షన్లు మంజూరు చేయడం గమనార్హం.

ఆరవీటి పెద్ద యల్లయ్య, చిన్న యల్లయ్య, వలల చెంచయ్య, వల్లల సుబ్బరాయుడు, బల్లా నాగేశ్వరరెడ్డి, చేగిరెడ్డి చిన్న పోతిరెడ్డిలు వికలాంగులు కాకపోయినప్పటికి వికలాంగుల పెన్షన్లు పొందారు. బొల్లుపల్లెలో సర్పంచ్ భర్త ఆయన దాయాదులు కందాల రామిరెడ్డి, కందాల చిన్న కోటిరెడ్డి, కందాల కోటేశ్వరరెడ్డిలు అందరు ఒకేరోజు పుట్టినట్లు ఆధార్ కార్డులు మార్పించుకొని పెన్షన్లు పొందడం విశేషం.

ఆధార్‌కార్డులో వయస్సు మారిస్తే రూ.2వేలు..

పెన్షన్ మంజూరు చేయడానికి ఆధార్ ప్రామాణికం కావడంతో తక్కువ వయస్సు వున్నవారు పెన్షన్‌కు అర్హులుకారు. ఆధార్‌కార్డులో వయస్సు మార్చేందుకు దళారులు రంగంలోకి దిగారు. ఇందుకోసం ఒక్కొక్కరి నుంచి రూ.2వేలు వసూలు చేసి ఆధార్ కార్డులలో వయస్సు మార్చారని తెలిసింది. మండలంలో పింఛన్లు పొందిన వారిలో అధిక శాతం తప్పుడు సర్టిపికెట్లు సమర్పించిన వారేనని అధికారులు పారదర్శకంగా విచారణ నిర్వహిస్తే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తవమతోంది.

మెడికల్ సర్టిఫికెట్‌కు రూ.5 వేలు చెల్లించిన లబ్ధిదారులు..

పెన్షన్లు పొందాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం 65 సంవత్సరాల వయసు నిండాలి. లేదా వికలాంగులో.. వితంతువులో అయి ఉండాలి. ఎలాగైనా తమ అనుచరులకు పెన్షన్లు మంజూరు చేయించాలని భావించిన నాయకులు ఎమ్మెల్యేకి ముఖ్య అనుచరునిగా ఉన్న వృద్ధ నాయకుని బంధువును ఆశ్రయించారు. పెన్షన్లకు ఆశపడే వారి నుంచి రూ.5వేల చొప్పున వసూలు చేశారు. ఒంగోలు సదరం ఆఫీసులోని కొందరి సహకారంతో మూగ, చెవుడు సర్టిఫికెట్లు మంజూరు చేయించారు. వికలాంగుల కోటాలో పెన్షన్లు మంజూరు చేశారు. ఇలా ఆ దళారి 500 సర్టిఫికెట్లు తయారు చేయించినట్లు ప్రచారం జరుగుతోంది.

మా ప్రమేయం ఏమీ లేదు..

మండలంలో కొత్తగా మంజూరైన పింఛన్లు విషయంలో మా ప్రమేయం ఏమీ లేదు. అధికార పార్టీ నాయకులు చెప్పిన వారినే ఎంపిక చేశాం. ఎమ్మెల్యేనే పింఛన్లు మంజూరు చేయించారు. ఆయన చెప్పిన నాయకుల పని చేయాలి కదా..? పంచాయతీలకు దామాషా ప్రకారం మంజూరు చేయాలి. అయితే అధికారపార్టీ నాయకులు ఒత్తిడి చేసి వారి ఇష్ట ప్రకారం చేయించుకున్నారు.

– కార్తీక్, ఎంపీడీవో, అర్ధవీడు

కలెక్టర్ ఆదేశాలు పాటించరా?

అద్దంకి:



మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాసరావు

నియోజకవర్గ స్థాయి అధికారుల సమీక్ష సమావేశానికి హాజరు కాని పంచాయతీ సెక్రటరీలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త (ఆర్డీఓ) కె. శ్రీనివాసరావు ఆదేశించారు. స్థానిక గీతా మందిరంలో మంగళవారం అద్దంకి, సంతమాగులూరు, జే పంగులూరు, కొరిశపాడు, బల్లికురవ మండలాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. పంచాయతీల్లో క్లోరినేషన్, డీ సిల్టింగ్, స్ప్రేయింగ్, స్టాగినేషన్ పనులు ఎంత శాతం పూర్తయ్యాయే అడిగి తెలుసుకున్నారు. అద్దంకి మండలంలో కలవకూరు, సింగరకొండపాలెం, సంతమాగులూరు మండలంలో నలుగురు పంచాయతీ సెక్రటరీలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవోలకు చెప్పారు.

వందశాతం పూర్తి చేశాం..

సంతమాగులూరు మండలంలోని సంతమాగులూరు, మక్కెనవారిపాలెం గ్రామాల్లో వంద శాతం శానిటేషన్, కొమ్మాలపాడులో 80 శాతం, మిగిలిన గ్రామల్లో 50 శాతం పూర్తయినట్లు చెప్పారు. జే పంగులూరు మండలంలో 10 గ్రామాల్లో వంద శాతం, 11 గ్రామాల్లో 50 శాతం పూర్తయ్యాని చెప్పారు. మరుగుదొడ్లు, హౌసింగ్, ఐసీడీఎస్, ఆర్‌డబ్ల్యూఎస్, వెటర్నరీ, వెలుగు, హార్టీకల్చర్, వైద్య ఆరోగ్య శాఖ, ఎన్నెస్పీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవోలు హేమాద్రినాయుడు, శ్యామ్ ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్లు శ్రీనివాసరెడ్డి, రాజన్‌నాయుడు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

నగరంలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

ఒంగోలు:

నగరంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అటవీశాఖ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖామంత్రి శిద్దా రాఘవరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఒంగోలులోని తన నివాసంలో ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ వెంకట కృష్ణతో ఆయన సమీక్షించారు. నగరంలోని అన్ని డివిజన్లలో వాటర్ ట్యాంకర్లు పెంచి, ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఇదే సందర్భంగా దర్శి నియోజకవర్గాన్ని గృహ నిర్మాణంలో రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో ఉంచేందుకు చర్యలు చేపట్టాలని గృహ నిర్మాణ శాఖ డీఈఈని ఆదేశించారు.

టీకాల లక్ష్య సాధనకు కృషి చేయాలి

ఒంగోలు సెంట్రల్ : మీజిల్స్-రుబెల్లా లక్ష్యాలను సాధించని పీహెచ్‌సీలను పరిశీలించాలని వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త డైరక్టర్ డాక్టర్ వసంత అన్నారు. ఒంగోలు నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ చాంబర్‌లో మంగళవారం డివిజనల్ వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ టీకాల లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు. 9 నెలల వయసు నుంచి 15 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల వరకూ ఎంఆర్ వ్యాక్సిన్‌ను తప్పని సరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శకుంతల, డీటీసీఓ డాక్టర్ సురేష్ కుమార్, డీఎల్ఓ డాక్టర్ పద్మావతి, డాక్టర్ మాధవీలత, కుటుంబ గణాంక అధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

స్టాప్‌నర్సు పోస్టులకు కౌన్సెలింగ్

ఒంగోలు సెంట్రల్ : జిల్లాలోని ఏపీవీవీపీ వైద్యశాలలో కాంట్రాక్టు పద్ధతిపై స్టాఫ్ నర్సు పోస్టులకు మంగళవారం సంయుక్త కలెక్టర్ చాంబర్‌లో జేసీ నాగలక్ష్మి కౌన్సెలింగ్‌ను నిర్వహించారు. మొత్తం 25 పోస్టులకు గానూ 23 పోస్టులకు కౌన్సిలింగ్‌ను నిర్వహించారు. త్వరలో వీరికి పోస్టింగ్‌లను ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల జిల్లా సమన్వయ కర్త డాక్టర్ ఉషా, డీఎంహెచ్ఓ డాక్టర్ జె యాస్మిన్, వైద్య సిబ్బంది,నర్సింగ్ అభ్యర్థులు పాల్గొన్నారు.

మూడో విడత రుణమాఫీ

ఏది బాబూ..?

- కేటాయించిన రూ.3,600 కోట్లు విడుదల కాని వైనం
- ఎదురుచూస్తున్న రైతాంగం
- మండిపడుతున్న రైతు సంఘాల నాయకులు
- ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్

ఒంగోలు టూటౌన్ :

మూడో విడత రుణమాఫీ నిధుల విడుదల కోసం జిల్లా రైతాంగం ఎదురు చూస్తోంది. ఇప్పటికే నిధులు కేటాయించినట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ విడుదల చేయకపోవడంతో రైతు సంఘాల నాయకులు మండిపడుతున్నారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

చంద్రబాబు తీరుపై తీవ్ర విమర్శలు...

సీఎం చంద్రబాబు గత సార్వత్రిక ఎన్నికల సమయంలో అధికారం కోసం అలవిమాలిన హామీలిచ్చి ఓట్లు వేయించుకున్నారు. వాటిలో ప్రధానమైనది రైతు రుణమాఫీ. రైతులెవరూ రుణబకాయిలు చెల్లించవద్దని, టీడీపీని గెలిపించి తనను సీఎంను చేస్తే రుణాలు మాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో రైతులు నమ్మి టీడీపీకి ఓట్లేసి అధికారం కట్టబెట్టారు. గెలిచిన వెంటనే ప్లేట్ ఫిరాయించిన చంద్రబాబు.. ఒకేసారి కాకుండా విడతల వారీగా రుణమాఫీ చేస్తానని చెప్పారు. తొలివిడతలో జిల్లాలో 4.59 లక్షల మంది రైతులకు రూ.600.11 కోట్లు చెల్లించగా, అర్హుల జాబితాలో వందలాది మంది రైతుల పేర్లు గల్లంతయ్యాయి. బంగారం తాకట్టు పెట్టి పంట రుణాలు పొందిన చాలామంది రైతుల రుణం మాఫీ కాకపోవడంతో రైతు సంఘాలు, రైతుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. రైతులు ఆందోళన కూడా చేశారు. వ్యవసాయ శాఖ కార్యాలయాలను ముట్టడించారు. పలు కారణాలు చెప్పి కాలయాపన చేసి ఎంతో మంది రైతులకు రుణమాఫీ చేయకుండా వంచించారు. రెండో విడతలో జిల్లాలో 1,45,378 మంది రైతులకు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. రూ.343.54 కోట్లు విడుదల చేశారు. కానీ, ఈసారి కూడా ఎంతో మంది రైతులకు అన్యాయం జరిగింది. రుణమాఫీ కాక బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన రైతులు చివరకు ఆ ప్రయత్నాలను విరమించుకున్నారు. అనంతరం రాష్ట్రంలో జరిగిన పలు సభల్లో సీఎం చంద్రబాబును రుణమాఫీ జరగని రైతులు నిలదీశారు. సభలోనే ప్రశ్నించి పరువు తీశారు. అయినప్పటికీ ఎంతోమంది రైతులకు రుణమాఫీ జరగలేదు.



మూడో విడత రుణమాఫీ నిధులు విడుదల చేయాలని కోరుతూ గత శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న రైతు సంఘాల నాయకులు

ప్రశ్నార్థకంగా మూడో విడత రుణమాఫీ నిధులు...

టీడీపీ అధికారంలోకి వచ్చి దాదాపు మూడున్నరేళ్లవుతోంది. కానీ, ఇంతవరకు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదు. ఇటీవల మూడోవిడత రుణమాఫీ కోసమని రూ.3,600 కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రకటించి కూడా నాలుగు నెలలైంది. నేటికీ ఒక్క రూపాయి విడుదల కాలేదు. రైతులు మాత్రం రోజూ ఎదురు చూస్తున్నారు. రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు కూడా చేస్తున్నారు. ఇటీవల స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలో 93 శాతం మంది రైతులు అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రైతులకిచ్చిన హామీలను సకాలంలో అమలుచేయకపోవడం వల్ల ఎంతో మంది రైతులు బలవుతున్నారని రైతు సంఘాల నాయకులు మండిపడ్డారు. ఒక్క ప్రకాశం జిల్లాలోనే గడిచిన మూడేళ్లలో దాదాపు 60 మందికిపైగా రైతులు పురుగుమందు తాగి ఆత్మహత్యలు చేసుకున్నారు. దీంతో ఆ రైతులపై ఆధారపడిన కుటుంబాలు వీధినపడుతున్నాయి. అయినా.. మూడో విడత రుణమాఫీ గురించి ప్రభుత్వం నోరు మెదపడం లేదు. మూడో విడత రుణమాఫీ నిధులు వెంటనే విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తామని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాలి మరి.

అన్ని అప్పులకూ ఆధార్ లింకేజీ

- కౌలు రైతుల రుణాలకూ అనుసంధానం
- జీఎస్టీలో నమోదైన సహకార సంఘాల రుణాలకు మాత్రమే బ్యాంకు గ్యారంటీ
- పీడీసీసీబీ పాలకవర్గ సమావేశంలో చైర్మన్ ఈదర మోహన్‌బాబు


మాట్లాడుతున్న చైర్మన్ ఈదర మోహన్‌బాబు

ఒంగోలు : సహకార కేంద్ర బ్యాంకులు జారీచేసే అన్ని రుణాలకూ ఆధార్ లింకేజీ తప్పనిసరైందని ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ ఈదర మోహన్‌బాబు తెలిపారు. మంగళవారం స్థానిక బ్యాంకులోని సమావేశ మందిరంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా మోహన్‌బాబు మాట్లాడుతూ కౌలు రైతుల రుణాలకు సైతం ఆధార్ లింక్ చేస్తేనే తక్కువ వడ్డీకి రుణం ఇవ్వడం సాధ్యమవుతుందన్నారు. బ్యాంకులో పనిచేస్తున్న మెసింజర్ల పదవీకాలం 2017 జూన్ 30వ తేదీ నుంచి 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచడం జరిగిందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువుల సరఫరాకు సంబంధించి గతంలో ఉన్న నిబంధనలతో పాటు అదనంగా జీఎస్టీలో నమోదు చేసుకున్న సంఘాలకు మాత్రమే బ్యాంకు గ్యారంటీ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా బ్యాంకుకు సంబంధించి రూ.700 కోట్లు స్వల్పకాలిక రుణాలు, రూ.30 కోట్లు దీర్ఘకాలిక రుణాలు, రూ.150 కోట్ల కర్షక వికాస రుణాలు మంజూరు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నా రు. నాబార్డు జిల్లా అధికారిణి జ్యోతి శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకులిచ్చే అప్పులు ఏవైనా తప్పనిసరిగా ఆధార్ సీడింగ్ ఉండాల్సిందేనన్నారు. ఆధార్ సీడింగ్ ఉంటేనే ప్రభుత్వం కల్పించే వడ్డీ రాయితీలు, ఎరువులు, విత్తనాల కొనుగోలులో రాయితీలు అందుతాయన్నారు. రైతుకు ఇచ్చే ప్రతి అప్పుకు ఆధార్ లింకేజీ అయ్యేలా చూడాల్సిందిగా బ్యాంకు అధ్యక్షులకు విజ్ఞప్తి చేశారు. బ్యాంకు పాలకవర్గ సభ్యులు, సీఈవో కుంభా రాఘవయ్య, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

మద్యం షాపు వద్దంటూ ఆందోళన


ఆందోళన చేస్తున్న మహిళలు

ఒంగోలు క్రైం : నగరంలోని కర్నూలు రోడ్డులో మద్యం షాపు వద్దంటూ మంగళవారం మహిళలు ఆందోళనకు దిగారు. కర్నూలు రోడ్డులోని శ్రీ షిరిడీ సాయిబాబానగర్‌కు చెందిన మహిళలు ఐద్వా ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో మద్యం షాపు ఏర్పాటు చేస్తున్న భవనం ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఐద్వా నగర అధ్యక్షురాలు కంకణాల రమాదేవి మాట్లాడుతూ కాలనీలో ఇళ్ల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. వీరి ఆందోళనకు శ్రీనివాస, రెవెన్యూ కాలనీల ప్రజలు మద్దతు పలికారు. సమాచారం అందుకున్న తాలూకా సీఐ వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో వాదనకు దిగారు. మహిళలు అడ్డం తిరిగారు. అనంతరం మంత్రి శిద్దాను కలిసి ఫిర్యాదు చేయడంతో ఎక్సైజ్ అధికారులకు ఫోన్‌చేసి మాట్లాడారు. ఆ ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దని చెప్పారు. ఆందోళనలో మహిళా నాయకురాలు సుబ్బరావమ్మ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

- మద్దతు పలికిన వైఎస్సార్ సీపీ నేతలు
- రాజకీయం చేయాలని చూసిన తెలుగు తమ్ముళ్లు
- మహిళలు ఆగ్రహించి ఛీ కొట్టడంతో వెనుదిరిగిన తమ్ముళ్లు


మహిళలకు మద్దతుగా ఓఎంసీ కమిషనర్‌తో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నేతలు కుప్పం ప్రసాద్, శింగరాజు వెంకట్రావు


టీడీపీ నగర అధ్యక్షుడిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మహిళలు

ఒంగోలు అర్బన్ : అధికార పార్టీ నేతలు, అధికారులకు ముందుచూపు లేని కారణంగా గుక్కెడు నీటి కోసం నగరంలో పలుచోట్ల మహిళలు రోడ్డెక్కారు. వారానికి ఒకసారి నీటి సరఫరా జరుగుతున్నా కమ్మపాలేనికి సుమారు గంటన్నరపాటు నీళ్లిచ్చి, తమకి 40 నిమిషాలు కూడా నీరు ఇవ్వలేదని, అది కూడా నీటి సరఫరా సమయాలు ఇష్టం వచ్చినట్లు పాటిస్తున్నారంటూ కొత్తపట్నం బస్టాండ్ వాటర్ ట్యాంకు వద్ద రంగుతోట మహిళలు మంగళవారం ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కుప్పం ప్రసాద్, నగర అధ్యక్షుడు శింగరాజు వెంకట్రావు ఆందోళన చేస్తున్న మహిళల వద్దకు వెళ్లి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కుప్పం ప్రసాద్ మాట్లాడుతూ ఒక ప్రాంతానికి ఎక్కువ సమయం, మరో ప్రాంతానికి తక్కువ సమయం నీరివ్వడం దారుణమన్నారు. ఎప్పుడూ ఇళ్లు దాటని మహిళలు నీటి కోసం రోడ్డెక్కారంటే.. అధికార పార్టీ నేతలు, అధికారుల ముందుచూపు లేకపోవడమే కారణమన్నారు. నీటి ఎద్దడి ఉన్న సమయంలో అయినా అధికారులు పారదర్శకంగా నీటి సరఫరా చేయాలన్నారు. శింగరాజు వెంకట్రావు మాట్లాడుతూ సాగర్ జలాలు వచ్చిన సమయంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రతిరోజూ తాగునీరు ఇస్తానని చెప్పి వర్షాకాలంలోనూ వారానికి ఒకసారి కూడా ఇవ్వలేకపోవడం సిగ్గుచేటన్నారు. ఆందోళన చేస్తున్న సమయంలో కుప్పం ప్రసాద్ నగరపాలక కమిషనర్‌కు ఫోన్ చేసి సంఘటన స్థలానికి రావాలని, బాధితులకు న్యాయం చేయాలని చెప్పడంతో కమిషనర్ అక్కడికి చేరుకుని మహిళలతో మాట్లాడి వారికి సర్దిచెప్పారు. నీటి ఎద్దడి ఉంది కాబట్టి కొంత ఇబ్బందులు ఉంటాయని, ఇక నుంచి ఉదయం 11 గంటల్లోపు సరఫరా చేస్తామని, స్థానికంగా ఉన్న బోరింగ్‌లు ఉపయోగంలోకి తెస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. నీళ్లు కావాల్సిన వాళ్లు నగరపాలక సంస్థకి ఫోన్ చేస్తే ట్యాంకర్లు పంపుతామని చెప్పడంతో ఆందోళన సద్దుమణిగింది. వైఎస్సార్ సీపీ నేతల జోక్యంతో స్పందించిన అధికారులు వెంటనే ఆ ప్రాంతంలో బోరింగులను పరిశీలించి మరమ్మతులు చేపట్టారు.

తెలుగు తమ్ముళ్లను ఛీ కొట్టిన మహిళలు...

నగరపాలక కమిషనర్‌తో మహిళలు, వైఎస్సార్ సీపీ నేతలు తాగునీటి సమస్యపై మాట్లాడుతుండగా అక్కడికి చేరుకున్న టీడీపీ నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు నేను స్థానికుడినని, సమస్య నా దృష్టికి తీసుకురావాలని మహిళలను ప్రశ్నించారు. వైఎస్సార్ సీపీ నేతలు రాజకీయం చేస్తున్నారని అనడంతో అక్కడి మహిళలు ఆగ్రహించి ఛీ కొట్టారు. ఏ రోజైనా నీటి సమస్యపై ఒక్క ఇంటికైనా వచ్చి మాట్లాడారా..? అని ప్రశ్నించారు. సొంత ప్రయోజనాల కోసం నగరపాలక సంస్థని వినియోగించుకోవడమే తప్ప స్థానికుల కోసం ఏరోజైనా పనిచేశారా..? అని ప్రశ్నించారు. సమస్య తీవ్రంగా ఉన్న సమయంలో రాజకీయాలు చేయడం సరికాదని హితవు పలికారు. అక్కడే ఉన్న పోలీసులు కూడా సదరు నేతను అక్కడి నుంచి వెళ్లిపోవాలని చెప్పడంతో చేసేది లేక తెల్లమొహం వేసుకుని వెను తిరిగారు.


ఆందోళన చేసిన వారికి బెదిరింపులు...

ఆందోళన చేసిన వారితో తెలుగుదేశం పార్టీ చోటా నాయకులు బెదిరింపులకు దిగినట్లు సమాచారం. ఆందోళన చేసిన వారిలో కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని, నేడో రేపో ఎమ్మెల్యే వస్తాడని, వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తారని బెదిరిస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుడుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు

రైల్వే టైంటేబుల్

రైల్వే ఎంక్వైరీ టోల్‌ఫ్రీ నం:139

రైలు బండ్ల వేళల్లో పలు మార్పులు చోటుచేసుకున్నాయి.

(ఒంగోలు నుంచి తెనాలి వైపునకు - డౌన్‌లైన్)

రైలు నం.	రైలు పేరు	నుంచి	వరకు	రైలు బయలుదేరే సమయం
17487	తిరుమల	తిరుపతి	విశాఖపట్నం(రోజూ)	00.53
12829		చెన్నై	భువనేశ్వర్(శని)	01.28
12852		చెన్నై	భిలాస్‌పూర్ (మంగళ)	01.28
22870		చెన్నై	విశాఖపట్నం (బుధ)	01.28
22631		చెన్నై	బికనీర్ ఏసీ (శుక్ర)	01.28
12664	తిరుచ్చి	తిరుచనాపల్లి	హౌరా (బుధ,శని)	03.10
12666		కన్యాకుమారి	హౌరా (ఆది)	03.10
15629		చెన్నై ఎగ్మూర్	గౌహతి (మంగళ)	03.10
15929		చెన్నై ఎగ్మూర్	డిబ్రూగర్ టౌన్ (శుక్ర)	03.10
12897		పాండిచ్చేరి	భువనేశ్వర్ (గురు)	03.10
22646	అహల్యనగరి	తిరువనంతపురం	ఇండోర్ (ఆది)	03.30
22648		తిరువనంతపురం	కోర్బా (మంగళ,శుక్ర)	03.30
12522		ఎర్నాకుళం	బరోని (శని)	03.30
12512	రప్తీసాగర్	తిరువనంతపురం	గోరఖ్‌పూర్ (సోమ,బుధ,గురు)	03.30
12840	మెయిల్	చెన్నై	హౌరా (రోజూ)	03.45
13352	బొకారో	అలెప్పీ	ధన్‌బాద్/టాటా (రోజూ)	04.27
17229	శబరి	కొచ్చివేలి	హైదరాబాద్ (రోజూ)	04.40
12864	యశ్వంత్‌పూర్	యశ్వంత్‌పూర్	హౌరా (రోజూ)	06.53
12611	గరీభ్‌రథ్	చెన్నై	నిజాముద్దీన్ (శని)	09.50
17405	కృష్ణా	తిరుపతి	ఆదిలాబాద్ (రోజూ)	09.58
16031	అండమాన్	చెన్నై	జమ్మూతావి (బుధ,గురు,ఆది)	10.26
16093	లక్నో	చెన్నై	లక్నో (మంగళ,శని)	10.26
22643		ఎర్నాకుళం	పాట్నా (మంగళ,బుధ)	10.50
12515		తిరువనంతపురం	గౌహతి (సోమ)	10.50
12509		బెంగళూరు	గౌహతి (గురు,శుక్ర,శని)	10.50
12077	జనశతాబ్ది (వయా గుంటూరు)	చెన్నై	విజయవాడ (మంగళ మినహా)	11.45
12643	మిలీనియం	తిరువనంతపురం	నిజాముద్దీన్ (బుధ)	11.36
12645		ఎర్నాకుళం	నిజాముద్దీన్ (ఆది)	11.36
12390		చెన్నై ఎగ్మూర్	గయ (మంగళ)	12.01
22808		చెన్నై	సత్రాగచ్చి(గురు,ఆది)	12.01
12842	కోరమాండల్	చెన్నై	హౌరా (రోజూ)	12.55
16787	హిమసాగర్	కన్యాకుమారి	జమ్మూతావి (శని)	13.33
16687	నవయుగ	మంగళూర్	జమ్మూతావి (మంగళ)	13.33
12659	గురుదేవ్	నాగర్‌కోయిల్	షాలీమార్ (సోమ)	13.33
12656	నవజీవన్	చెన్నై	అహ్మదాబాద్ (రోజూ)	13.57
22641		తిరువనంతపురం	షాలీమార్(శుక్ర,ఆది)	14.21
12507		ఎర్నాకుళం	గౌహతి(బుధ)	14.21
15901		యశ్వంత్‌పూర్	డిబ్రూగర్‌టౌన్(మంగళ)	14.21
22611		చెన్నై	న్యూజల్పాయ్‌గురి(బుధ)	15.05
17480		తిరుపతి	పూరీ(ఆది,గురు మినహా)	15.22
17482		తిరుపతి	భిలాస్‌పూర్(ఆది,గురు)	15.22
22880		తిరుపతి	భువనేశ్వర్(సోమ)	16.45
22872		తిరుపతి	భువనేశ్వర్(ఆది)	16.45
18568		కొల్లం	విశాఖపట్నం(ఆది)	16.45
16359		ఎర్నాకుళం	పాట్నా(ఆది)	17.45
15119		రామేశ్వరం	వారణాశి(గురు)	17.45
12712	పినాకినీ	చెన్నై	విజయవాడ(రోజూ)	18.31
22613	హల్దియా	చెన్నై	హల్దియా(గురు)	19.00
22852		మంగళూర్	సత్రాగచ్(ఆది)	19.00
12890		యశ్వంత్‌పూర్	టాటానగర్(సోమ)	19.00
12375		చెన్నై	అసన్‌సోల్(శని)	19.00
12295	సంఘమిత్ర	బెంగళూరు	పాట్నా(రోజూ)	19.54
12709	సింహపురి	గూడూరు	సికింద్రాబాద్(రోజూ)	20.34
12578	బాగ్‌మతి	బెంగళూరు	దర్భంగ(శని)	20.37
12763	పద్మావతి	తిరుపతి	సికింద్రాబాద్(రోజూ)	20.50
15905		కన్యాకుమారి	డిబ్రూగర్‌టౌన్ (ఆది)	21.05
12603		చెన్నై	హైదరాబాద్	21.27
17209	శేషాద్రి	బెంగళూరు	కాకినాడ(రోజూ)	21.59
12733	నారాయణాద్రి	తిరుపతి	సికింద్రాబాద్	22.18
17643	సర్కార్	చెన్నై ఎగ్మూర్	కాకినాడ(రోజూ)	22.37
12753	చార్మినార్	చెన్నై	హైదరాబాద్(రోజూ)	22.43
12615	జీటీ	చెన్నై	న్యూఢిల్లీ(రోజూ)	23.25
17401		తిరుపతి	నర్సాపూర్(రోజూ)	23.37
12253		యశ్వంత్‌పూర్	భాగల్పూర్(శని)	23.53
16864		మన్నార్‌గుడి	భక్తి కోటి(మంగళ)	....
22802		చెన్నై	విశాఖపట్నం(ఆది)	....
ప్యాసింజర్‌లు				
57241	ప్యాసింజర్	బిట్రగుంట	విజయవాడ(రోజూ)	05.25
57257	ప్యాసింజర్	తిరుపతి	కాకినాడ(రోజూ)	07.25
57277	ప్యాసింజర్	గూడూరు	విజయవాడ(రోజూ)	09.10
67257	ప్యాసింజర్	ఒంగోలు	తెనాలి(రోజూ)	12.35
67260	ప్యాసింజర్	ఒంగోలు	విజయవాడ(రోజూ)	14.35
67279	ప్యాసింజర్	గూడూరు	ఒంగోలు(రోజూ)	18.15
67297	ప్యాసింజర్	ఒంగోలు	విజయవాడ(రోజూ)	18.35
57329	ప్యాసింజర్	తిరుపతి	గుంటూరు(రోజూ)	20.19

జిల్లా అధికారులు

జిల్లా అధికారి పేరు	హోదా	మొబైల్ నంబర్
వి.వినయచంద్	జిల్లా కలెక్టర్	8886616001
ఎస్.నాగలక్ష్మి	జిల్లా జాయింట్ కలెక్టర్	8886616002
ఎన్.ప్రభాకర్‌రెడ్డి	జిల్లా రెవెన్యూ అధికారి	8886616004
టీ.వెంకటేశ్వర్లు	జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి	8008301512
బివి సాయి కుమారి	జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి	7093009699
మురళీకృష్ణ	జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు	8886612901
రవీంద్రనాథ్ ఠాగూర్	జిల్లా పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు	9989932874
ఎస్.ఎస్.ఎస్.వి.ప్రసాద్	జిల్లా పంచాయతీ అధికారి	9949900123
విజయ భాస్కర్	జిల్లా విద్యాశాఖ అధికారి	9849909108
జోసెఫ్	జిల్లా ఎక్సయిజ్ శాఖ డిప్యూటీ కమిషనర్	9491088756
సత్య ఏసుబాబు	జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్	9440627100
ఎబిటియస్ ఉదయరాణి	జిల్లా అదనపు ఎస్పీ	9440627101
కే.ఆదంసాహెబ్	ఆర్టీసీ రీజనల్ మేనేజర్	9959225690
డాక్టర్ జే.యాస్మిన్	జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి	8886604767
వల్లీశ్వరి	రిమ్స్ డైరెక్టర్	9849127912
వీ.వీరరాజు	నీటిపారుదలశాఖ సీఈ	9440100486
ఓ.శారద	ఎన్‌ఎస్‌పీ ఎస్‌ఈ	9490757800
మురళి	డీఆర్‌డీఏ పీడీ	9866836669
వెండిదండి శ్రీనివాసరెడ్డి	దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్	9491000676

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 ఎలక్షన్ డే
ఉ.09.30 ఎలక్షన్ డే
ఉ.10.00 ఎలక్షన్ డే
ఉ.10.30 ఎలక్షన్ డే
మ.02.30 ఎలక్షన్ డే
సా.04.30 ఎలక్షన్ డే
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక:ద డెస్ట్రాయర్



మా మూవీస్
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



జీ సినిమా
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
మ.02.45 ఆర్జు
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

ప్రకాశం వాతావరణం

గరిష్ఠం : 36.9° కనిష్ఠం : 25.3°



నేడు : స్వల్పంగా గాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
గరిష్ఠం 34 డిగ్రీలు, కనిష్ఠం 26 డిగ్రీలు.




రేపు : అక్కడక్కడా వర్షం పడవచ్చు. బలమైన గాలులు వీస్తాయి. ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్ఠం 33 డిగ్రీలు, కనిష్ఠం 26 డిగ్రీలు.



శుక్రవారం : ఒకటి రెండు చోట్ల జల్లులు పడవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
గరిష్ఠం 33 డిగ్రీలు, కనిష్ఠం 25 డిగ్రీలు.

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ బాగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.
సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	–	15 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–	25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–	10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	–	200 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : ఒంగోలు - శ్రీనివాసరావు : 9705347541 ; ఒంగోలు టౌన్ - కిషోర్ : 9705347546 ; ఒంగోలు క్రైం - మాల్యాద్రి : 9951760678 ; ఒంగోలు సెంట్రల్ - సువర్ణరాజు : 9063790999 ; ఒంగోలు టూటౌన్ - ఏడుకొండలు : 9618874024 ; ఒంగోలు అర్బన్ - రామకృష్ణ : 8520084565 ; ఒంగోలు కల్చరల్ - ఎంవీఎస్ శాస్త్రి : 9948409528; ఒంగోలు రూరల్ - కరుణాకర్ : 9959590335 ; కొత్తపట్నం - వెంకట్రావు : 9963873908



ఈ దాహం తీరనిది

- తీవ్ర వర్షాభావంతో పైకి రానంటున్న పాతాళగంగమ్మ
- ఎండిపోతున్న తాగునీటి వనరులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు


వలేటివారిపాలెం చెరువులో నీరు అడుగంటిన దృశ్యం


చిల్లచెట్లతో నిండిన కరవది చెరువు

ఒంగోలు రూరల్ :

తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ప్రజలు దుర్భిక్ష పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. భూగర్భజలాలు అడుగంటటంతో అటు రైతులే కాదు ఇటు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మండలంలోని గుండాయపాలెం, దేవరంపాడు దళితవాడ, బొద్దులూరివారిపాలెం, దేవరంపాడు, ఉలిచి, చేజర్ల, పానకాలపాలెం గ్రామాలకు మోటార్ల ద్వారా పంపింగ్ చేసిన నీరు ఉప్పునీరుగా మారిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గుండ్లకమ్మ నది ఎండిపోవడంతో అధికారులు మల్లవరం జలాశయం నుంచి నీటిని విడుదల చేశారు.

ఉలిచి చెక్ డ్యాం వద్ద పరిస్థితిని ఒంగోలు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి పరిశీలించి గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలని ఆదేశించారు. అయినా ఇంత వరకు ప్రజలకు సక్రమంగా నీటిని అందించిన పాపాన పోలేదు. ఉప్పునీటిన ఉపయోగించుకోలేక బబుల్‌నీరు కొనుగోలు చేయలేక తీరప్రాంత గ్రామాల ప్రజల పడుతున్న బాధలు వర్ణణాతీతం. ఇదిలా ఉండగా త్రోవగుంట, కరవది రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పొక్లెనర్‌తో తవ్వకాలు సాగించడంతో మల్లవరం నుంచి నీటిని అందించే పైపులు పగిలిపోతున్నాయి. దీంతో మలవరం నీరు నాలుగురోజులకు ఒకసారి గ్రామానికి చేరుతుంది. కరవది గ్రామ చెరువు కోర్టు పరిధిలో ఉండడంతో చెరువు చిల్లచెట్లతో నిండింది. వంద ఎకరాల విస్తీర్ణం గల కరవది చెరువు ఒకసారి నింపగలిగితే ఐదేళ్ల పాటు నీటి సమస్య ఉండదని గ్రామస్తులు అంటున్నారు.

వలేటివారిపాలెంలో..

ఐటీసీ కంపెనీ అధికారులు వలేటివారిపాలెం గ్రామాన్ని దత్తత తీసుకుని మంచినీటి చెరువును మూడునెలల క్రితం బాగు చేశారు. చెరువుకు రివెటింగ్ చేసి వాకర్స్ కోసం రోడ్డును కూడా నిర్మించారు. గుండ్లకమ్మ నదికి నీరు వచ్చినా ఇంత వరకు చెరువుకు నీరు నింపాలనే ఆలోచన అధికారులకు రాలేదు. గ్రామంలో మూడు రోజులకు ఒకసారి వచ్చే మల్లవరం నీటిపై ఆధారపడి గ్రామస్తులు మంచినీటి అవసరాలు తీర్చుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి అవసరాలను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

తాగునీటి సమస్య విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్‌చంద్రను వివరణ కోరగా చెరువులు ఎండిపోయిన మాట వాస్తవమే అని నాలుగు రోజుల క్రితం గుండ్లకమ్మ నదిలో నీరు వచ్చిందని చెప్పారు. గతంలో ఉన్న ఉప్పునీటి సాంద్రత వలన నీరు ఉప్పునీరుగా మారిందన్నారు. మలవరం నీరు క్రమంగా అందిస్తున్నామని తెలిపారు.

నేడు కార్పొరేషన్ రుణాలకు లబ్ధిదారుల ఎంపిక

కొత్తపట్నం : వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బి.ఇందురేఖ మంగళవారం తెలిపారు. ఈ నెల 23న ఎస్టీ, మైనారిటీలు, 24న బీసీ, కాపులకు, 28న ఎస్సీలకు ఇంటర్వ్యూలు నిర్వహించున్నట్లు చెప్పారు. గతంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే అర్హులన్నారు.

27న విద్యార్థులకు వ్యాస రచన పోటీ

ఒంగోలు కల్చరల్ : వ్యావహారిక భాషా యోధుడు గిడుగు రామ్మూర్తి 155వ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక నాగార్జున డిగ్రీ కళాశాలలో తెలుగు భాషకు గిడుగు చేసిన సేవ అనే అంశంపై వ్యాస రచన పోటీ నిర్వహిస్తున్నట్లు జిల్లా రచయితల సమాఖ్య ప్రతినిధులు నూనె అంకమ్మరావు, కుర్రా ప్రసాద్ మంగళవారం పేర్కొన్నారు. విజేతలకు ఈ నెల 29న జరిగే సభలో బహుమతులను అందజేస్తారన్నారు.

ఓబీసీ మహాసదస్సు కరపత్రాల ఆవిష్కరణ

ఒంగోలు : విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈనెల 28న జరిగే ఓబీసీ మహాసదస్సుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. జిల్లాలోని బీసీ సంఘాల నాయకులు, బీజేపీలోని ఓబీసీ సంఘ నాయకులు అందరూ కార్యక్రమానికి తరలిరావాలని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బంగారు బాబు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శులు శెగ్గెం శ్రీనివాసరావు, విన్నకోట సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బిల్లును ఉపసంహరించుకోవాలి

ఒంగోలు సెంట్రల్ : న్యాయవాద వృత్తిని, స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా ఉన్న న్యాయవాద చట్ట సవరణ బిల్లు 2017ను కేంద్ర ప్రభుత్వం ఉప సంహరించుకోవాలని అఖిల భారతీయ న్యాయవాదుల సంఘం (అలు) జాతీయ కౌన్సిల్ సభ్యుడు యడవల్లి రమేష్, సంఘ జిల్లా అధ్యక్షుడు కె.శంకర్ కుమార్‌లు మంగళవారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ చట్ట సవరణతో విదేశీ న్యాయవాదులు, న్యాయసంస్థలు భారతదేశంలోకి ప్రవేశిస్తారన్నారు. బిల్లుకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రేపు రైతులకు అవగాహన సదస్సు


మాట్లాడుతున్న ఏఈ సురేష్

కొత్తపట్నం : రైతులకు ఐఎస్సై మోటార్లను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని, వీటిపై అవగాహన కోసం రైతులతో సమావేశాన్ని గురువారం ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసినట్లు విద్యుత్ ఏఈ సురేష్ తెలిపారు. స్థానిక విద్యుత్ కార్యాలయంలో విలేకర్లతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఈఎస్ఎల్, ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందన్నారు. ఐఎస్సై మార్కు కలిగిన మోటార్లను బిగించి పాతమోటార్లు తీసుకోనున్నట్లు చెప్పారు. వీటి వల్ల మోటార్లు కాలిపోకుండ, విద్యుత్ ఆదా అవుతుందన్నారు. సర్వీసులు ఉన్న ప్రతి ఒక్కరూ విద్యుత్ బిల్లు, ఆధార్ కార్డు, పాస్‌ఫొటోలు 2 తమ వెంట తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఈ కోరారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ఒంగోలు: ప్రముఖ ఆడిటర్ బాలా కుమారుడు సుధీర్ పెళ్లిరోజు, ఆయన మనుమడు సాత్విక్‌ల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కొప్పోలులోని బెజవాడ సుందరరామయ్య ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, నోటుపుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బెజవాడ వీరయ్య, హెచ్‌ఎం ఓగిరాల వెంకటేశ్వర్లు, కేసరి బ్రహ్మారెడ్డి, కోడెల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

‘హౌసింగ్ ఫర్ ఆల్’ కింద అందరికీ ఇళ్లు

– హౌసింగ్ ఈఈ వేణుగోపాల్



మాట్లాడుతున్న హౌసింగ్ ఈఈ

ఒంగోలు అర్బన్ : హౌసింగ్ ఫర్ ఆల్ పథకం కింద ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని హౌసింగ్ ఈఈ కె.వేణుగోపాల్ తెలిపారు. స్థానిక నగరపాలక కార్యాలయంలో ఓఎంసీ కమిషనర్‌తో కలిసి ఉద్యోగులతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకం కింద పేద, మధ్య తరగతి ప్రజలకు ఇంటి కల సాకారం అవుతుందన్నారు. ఓఎంసీ కమిషనర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ అర్బన్ ప్రాంతాల్లో గత ఏడాది 500 మందికి ఇళ్ల నిర్మాణం కోసం మంజూరు చేశామన్నారు. ఈ ఏడాది మరో 800మందికి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ బ్రహ్మయ్య, అసిస్టెంట్ సిటీ ప్లానర్ కె. వెంకటేశ్వర్లు,శానిటరీ సూపర్‌వైజర్ మోహన్‌రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో నేత్ర వైద్యశిబిరం


మాట్లాడుతున్న డాక్టర్ డి.అర్పణ షాఫర్

ఒంగోలు : స్థానిక డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో ఉచిత నేత్ర పరీక్షలను మోడరన్ కంటి ఆస్పత్రి వైద్యులు డాక్టర్ డి.అర్పణ షాఫర్ మంగళవారం నిర్వహించారు. శారీరక, మానసిక ఆరోగ్యాల ప్రభావం నేత్రాలపై ఉంటుందని, గ్లూకోమాని కూడా ప్రాథమిక దశలోనే నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్‌ఆంజనేయులు, డాక్టర్లు హేమలత, అనంతలక్ష్మి, పద్మావతి, యామిని అమ్మాజి, కంటి ఆస్పత్రి టెక్నీషియన్లు పాల్గొన్నారు.

ప్రజా ప్రయోజనాల కోసమే సమ్మె

- సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోంది
- కార్పొరేట్ల మొండి బకాయిలు తక్షణమే వసూలుచేయాలి
- ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనం, ప్రైవేటీకరణ చర్యలను మానుకోవాలి
- యూఎఫ్‌బీయూ జిల్లా కన్వీనర్ వి.పార్థసారధి



బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం ప్రకటిస్తున్న ప్రజాసంఘాలు

ఒంగోలు:

'మేం చేస్తున్న సమ్మె మా జీతాల పెంపు కోసం కాదు.. ప్రజా ప్రయోజనాల నిమిత్తం అనే విషయాన్ని ఖాతాదారులు, ప్రజలు అర్థం చేసుకోవాలి' అని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ వి.పార్థసారథి అన్నారు. స్థానిక ఆంధ్రా బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ వద్ద మంగళవారం బ్యాంక్ ఉద్యోగులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కరణల పేరుతో బ్యాంకులు విలీనం చేయాలని, జాతీయ బ్యాంక్‌లను ప్రైవేట్ పరం చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుంది. రుణాలు చెల్లించని కార్పొరేట్ల ముక్కు పిండి మరీ వసూలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.వి.ఆర్. చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వ బ్యాంక్‌లను కాపాడేందుకు ఉద్యోగులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పొరేట్లపై కేంద్రం ఉదాసీన వైఖరిగా వ్యవహరించడాన్ని ఖండించాలన్నారు. సీపీఐ నగర కార్యదర్శి ఉప్పుటూరి ప్రకాశరావు మాట్లాడుతూ సంస్కరణల పేరుతో మోదీ కార్పొరేటర్లకు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు.

బ్యాంకింగ్ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర

ఎన్‌డీఏ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు బ్యాంకింగ్ సంస్థలను నిర్వీర్యం చేసే పరిస్థితులు దాపురించాయని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.వి. కొండారెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. జీవిత బీమా జిల్లా ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టి మూడు సంవత్సరాలు అయిందని, నాలుగు బీమా కంపెనీలను ఒకటి చేయాలని కోరితే అందుకు ముందుకురాని మోదీ ప్రభుత్వం బాగా ఉన్న బ్యాంకులను విలీనం చేయడం ద్వారా ప్రజానీకానికి బ్యాంకు సేవలను దూరం చేసే యత్నానికి శ్రీకారం చుట్టిందని విమర్శించారు. ఆంధ్రా బ్యాంకు అధికారుల సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి.కె. రాజేశ్వరరావు మాట్లాడుతూ జాతీయ బ్యాంకులలో 80 శాతం మంది ప్రజలు బ్యాంకులలో దాచుకున్న డబ్బుకు ప్రభుత్వరంగ బ్యాంకులు కాపాలాగా వ్యవహరిస్తున్నాయన్నారు. బ్యాంకులను ప్రైవేటీకరిస్తే డిపాజిట్లకు రక్షణ కూడా ఉండదన్నారు. ఎస్‌బీఐ రీజినల్ సెక్రెటరీ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు అన్నీ కూడా కేవలం ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా మాత్రమే జరుగుతున్నాయని, ప్రైవేటు బ్యాంకుల ద్వారా జరగడంలేదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ఎన్‌సీబీఈ ఉపాధ్యక్షులు జి.విజయమోహన్ మాట్లాడుతూ మనం చేపట్టిన సమ్మెకు ఖాతాదారులు కూడా వచ్చి సంఘీభావం తెలపడం హర్షణీయమని, వారికి కృతజ్ఞతలు ప్రకటించారు. బెఫీ రాష్ట్ర అధ్యక్షులు చిడితోటి శోభన్‌బాబు మాట్లాడుతూ ప్రజల మద్దతుతో ప్రభుత్వ రంగ బ్యాంకులను కాపాడుకుంటూ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు , కార్పొరేట్ శక్తులను అడ్డుకునేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐబీఈఏ జిల్లా కార్యదర్శి యు.వేణుగోపాల్, ఎఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎంఎస్ సాయి, కె.జానికిరాం, వెలిది రామచంద్రరావు, కె.నాగరాజు, కిరణ్‌రాకేష్, రామయ్య, బ్రహ్మారెడ్డి, కృష్ణారెడ్డి, ఉమామహేశ్వరరావు, నరేంద్ర తదితరులు పాల్గొని ప్రసంగించారు.

నిలిచిన రూ. 400 కోట్ల లావాదేవీలు

ఒంగోలు : సమ్మె ప్రభావంతో మంగళవారం జిల్లా వ్యాప్తంగా బ్యాంకులు మూతపడ్డాయి. జిల్లాలో మొత్తం 471 బ్యాంకులు ఉండగా అందులో 299 బ్యాంకులు వాణిజ్య బ్యాంకులు, 99 గ్రామీణ బ్యాంకులు, 33 సహకార బ్యాంకులు, మరో 39 ప్రైవేటు బ్యాంకులు ఉన్నాయి. వీటిలో వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులతోపాటు పలు ప్రైవేటు బ్యాంకులలోని సిబ్బంది బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో పెద్ద ఎత్తున బ్యాంకు లావాదేవీలు నిలిచిపోయాయి. వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు అయితే బ్రాంచ్‌లను కూడా తెరవలేదు. దీంతోపాటు మూసి ఉన్న బ్యాంకు బ్రాంచ్‌ల ముందు బంద్ బోర్డులు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా సుమారుగా నగదు లావాదేవీలు కావొచ్చు లేదా బ్యాంకుల ద్వారా జరిగే ఇతర లావాదేవీలు కావొచ్చు దాదాపు రూ. 400కోట్లు నిలిచిపోయి ఉంటాయని అంచనా. ఈ సమ్మెలో 3500కు పైగా చీఫ్ మేనేజర్ స్థాయి మొదలు స్వీపర్ వరకు పాల్గొన్నారు.



ఎస్‌బిఐ బ్యాంకు ముందు బ్యాంక్‌బంద్ అంటూ ఏర్పాటుచేసిన బోర్డు,

సేవలపై ప్రజల్లో ఆగ్రహం

సమ్మె అని తెలిసినప్పటికీ బ్యాంకు బ్రాంచ్‌లలో నగదు నిల్వలు ఉంచడంలో బ్యాంకర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ పలువురు ఖాతాదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సేవలు సత్వరం , సక్రమంగా అందించలేనపుడు సర్వీసు చార్జీలు ఎలా విధిస్తారంటూ ఆగ్రహించారు.

రైత్వారీ అవసరాల కోసం మూడు ఏటీఎంల వద్దకు తిరిగా



నా ఖాతాలో రూ. 72 వేలు ఉన్నాయి. ఒంగోలు నగరానికి వచ్చిన నేను మూడు ఏటీఎంలలో నగదు కోసం తిరిగా. కానీ ఎక్కడ చూసినా నగదు మాత్రం రావడంలేదు. ఒక వైపు వ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్న దశలో ఇలా ఇబ్బంది పెట్టడం సరికాదు. దీనిపై బ్యాంకులు ఖాతాదారులకు సమాధానం చెప్పాలి.

– పాటిబండ్ల అనిల్‌కుమార్

సర్వీసు అందించకుండా సేవా రుసుం వసూలు సరికాదు



సేవలు సక్రమంగా అందించి సర్వీసు చార్జీ వసూలు చేస్తే ఖాతాదారులు తృప్తిపడతారు. కానీ ఏటీఎంలలో సరిగా నగదు ఉండడం లేదు. కానీ పెద్ద ఎత్తున సర్వీసు చార్జీ అంటూ వసూలుచేస్తున్నారు. సర్వీసు ఇవ్వకుండానే సర్వీసు ఛార్జీ అంటే ఎలా .

– చుండూరి భరత్‌రామ్

రేపు ప్రైవేట్ పాఠశాలల బంద్



మాట్లాడుతున్న అపుస్మా జిల్లా కార్యదర్శి కొల్లా మాధవరావు

ఒంగోలు : జిల్లా వ్యాప్తంగా గురువారం ప్రైవేటు పాఠశాలలు బంద్ నిర్వహిస్తున్నట్లు అపుస్మా జిల్లా కార్యదర్శి కొల్లా మాధవరావు తెలిపారు. మంగళవారం స్థానిక వి.ఎస్.జి. పాఠశాలలో జరిగిన అపుస్మా జిల్లా కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ ఈ బంద్‌కు పిలుపునిస్తున్నామన్నారు. అపుస్మా కర్నూలు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్యలపై విద్యార్థి సంఘనాయకులనే ముసుగులో కొందరు సంఘద్రోహులు చేసిన దాడిగా తాము భావిస్తున్నామన్నారు. దురదృష్టకర సంఘటనలో యాజమాన్యాల పాత్ర ఉంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని గాని అనాగరిక పద్ధతిలో భౌతిక దాడులు చేయడం అమానుషమన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ పాఠశాలల బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. సమావేశంలో అపుస్మా జిల్లా అధ్యక్షుడు హనుమంతరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీలకు చట్టబద్ధతా?

- ఓటు బ్యాంక్ కోసమే ముఖ్యమంత్రి ప్రకటన
- నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకుంటే ఉద్యమమే
- ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు రావిపాటి జయశేఖర్


మాట్లాడుతున్న ఐఎంఏ నాయకులు

ఒంగోలు సెంట్రల్:

ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధత కల్పిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడంపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు రావిపాటి జయశేఖర్ మాట్లాడుతూ ఓటు బ్యాంక్ రాజకీయం కోసమే ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారన్నారు. ఆర్ఎంపీలకు చట్టబద్ధత కల్పించడమంటే ఎంబీబీఎస్ డాక్టర్లను అవమానించడమేనన్నారు. 70 శాతం మంది ప్రజలు తమ జేబుల నుంచే జబ్బులకు డబ్బులు పెట్టుకుంటున్నారని.. ప్రభుత్వం ఇలాంటి వాటిపై దృష్టి సారిస్తే మంచిదన్నారు. వైద్య రంగంలో దళారీ విధానాలు, కమీషన్లకు పునాదిగా ఉన్న ఆర్ఎంపీలు, పీఎంపీల వ్యవస్థను ప్రభుత్వం ఎలా ప్రోత్సహిస్తుందని ప్రశ్నించారు. ఐఎంఏ జాతీయ కమిటీ సభ్యుడు నల్లూరి రాఘవరావు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాలు వైద్యులను వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. వైద్యుల సంఘాల్లో కూడా ఎన్నికలు లేకుండా నామినేటెడ్ పద్ధతిలో సభ్యులు తీసుకువచ్చేందుకు కుట్ర పన్నిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే దశల వారీగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఐఎంఏ నాయకుడు డాక్టర్ విద్యాశంకర్, డాక్టర్ కృష్ణారావు, ఫణిదర్, వీరయ్య, జగదీశ్ పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 32 మందికి ఉద్యోగాలు


ఉద్యోగానికి ఎంపికైన విద్యార్థినికి నియామక పత్రం అందిస్తున్న ప్రిన్సిపాల్ వసంతలక్ష్మి

ఒంగోలు: స్థానిక శ్రీనాగార్జున డిగ్రీ కాలేజీలో ఐసీఐసీఐ బ్యాంకు నిర్వహించిన ఉద్యోగ మేళాకు విశేష స్పందన లభించింది. మంగళవారం ఉదయం ప్రారంభమైన ఈ జాబ్‌మేళాకు జిల్లావ్యాప్తంగా 250 మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు. వారిలో 32 మంది విద్యార్థులు ఐసీఐసీఐ బ్యాంకు ఒంగోలు పర్మినెంట్ కేటగిరీలో సెలెక్ట్ అయ్యారని నాగార్జున డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ వి.రాంప్రసాద్ తెలిపారు. అనంతరం కాలేజి ప్రిన్సిపాల్ వసంతలక్ష్మి, హెచ్ఆర్ మేనేజర్ చేతుల మీదుగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఆర్.యోగయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం


సంఘటన స్థలంలో లారీ ఓనర్ సాంబశివ మృతదేహం

- లారీ టైరుకు పంక్చర్ కావడంతో మారుస్తుండగా కంటైనర్ ఢీకొని డ్రైవర్, ఓనర్ మృతి
- మృతులది గుంటూరు జిల్లా


తల దెబ్బతిని మృతిచెందిన డ్రైవర్ చెన్నయ్య

జె.పంగులూరు :

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం పాలైన సంఘటన జె.పంగులూరు మండలంలోని జాగర్లమూడి వారిపాలెం ఫ్లైఓవర్ వద్ద మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. గుంటూరు జిల్లా నరసరావుపేట నుంచి ఒంగోలుకు పశువుల దాణాతో వస్తున్న లారీ (ఏపీ 07 టీడీ 8939)కి జాగర్లమూడివారిపాలెం ఫ్లైఓవర్ వద్దకు వచ్చేసరికి వెనుక టైరు పంక్చరైంది. లారీ యజమాని గణపతి సాంబశివ (31), డ్రైవర్ ఇంటిబత్తిన చెన్నయ్య (45)లు లారీని పక్కకు తీసి టైరు మారుస్తున్నారు. ఆ సమయంలో గుంటూరు నుంచి కృష్ణపట్నం పోర్టుకు పొగాకు లోడుతో వెళ్తున్న కంటైనర్ (టీఎన్ 04 ఏక్యూ 0913) సాంబశివ, చెన్నయ్యల మీదగా దూసుకెళ్లింది. దీంతో వారిద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. మృతుల్లో సాంబశివ గుంటూరు జిల్లా పత్తిపాడు గ్రామానికి చెందిన వ్యక్తి కాగా, చెన్నయ్య గుంటూరు పట్టణంలోని శారదా కాలనీకి చెందిన వ్యక్తి. చీరాల డీఎస్పీ ప్రేమ్‌కాజల్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. హెడ్ కానిస్టేబుల్ సుధీర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాగుతో ఉడాయించిన ఆటోడ్రైవర్ పట్టివేత


బ్యాగు చోరీ చేసిన ఆటోడ్రైవర్ కేసు వివరాలు వెల్లడిస్తున్న తాలూకా సీఐ వెంకటేశ్వర్లు, వెనుక నిందితుడు, పోలీసులు



ప్రకాశం భవన్ ఎదురుగా పల్టీ కొట్టిన ఆటో

ఒంగోలు క్రైం :

ప్రయాణికులు దిగి బ్యాగు తీసుకునేలోపే దాంతో ఉడాయించిన ఆటోడ్రైవర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఒంగోలు తాలూకా పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వెంకటేశ్వర్లు ఆ వివరాలు వెల్లడించారు. ఈ నెల 14న స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న హోటల్ సెంట్రల్ పార్క్‌లో జరిగిన శుభకార్యానికి ఒంగోలు సత్యనారాయణపురంకు చెందిన రాజేష్‌కుమార్ హాజరయ్యారు. కార్యక్రమం ముగిసిన తర్వాత కుటుంబ సభ్యులు, బంధువులను ఆటోలో ఇంటికి పంపారు. వారు ఇంటి వద్ద దిగి డబ్బులిచ్చేలోపే ఆటోలో ఉన్న బ్యాగుతో సహా డ్రైవర్ పరారయ్యాడు. ఆటోలోని బ్యాగులో బంగారు ఆభరణాలు, పట్టుచీరలు ఉన్నాయి. దీంతో ఒంగోలు తాలూకా పోలీసులకు రాజేష్‌కుమార్ ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు.. సీసీ కెమేరాల ఫుటేజీ ఆధారంగా ఆటోను గుర్తించారు. ఆటో నంబర్ సరిగ్గా కనిపించకపోయినప్పటికీ ఆటోపై రాసి ఉన్న ఆర్ఎస్ చౌదరి అనే పేరు ఆధారంగా గుర్తించారు. ఆటో యజమానిని స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించి తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా గుర్రంపూడి మండలం సుగాలి జి.గూడెం (తండా)కు చెందిన సపావత్ హాథీరామ్ డ్రైవర్ అని నిర్ధారించుకున్నారు. స్థానిక శ్రీరాంకాలనీలోని హాథీరామ్ ఇంటిపై మంగళవారం మధ్యాహ్నం పోలీసులు దాడి చేశారు. అతన్ని అరెస్టు చేసి బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. దానిలో రూ.1.50 లక్షల విలువచేసే బంగారు నక్లెస్, చెంప సరాలు (9.1 సవర్లు), మూడు పట్టు చీరలు ఉన్నాయి. నిందితుడిని అత్యంత చాకచక్యంగా పట్టుకున్న పోలీసులను ఒంగోలు డీఎస్పీ గుంటుపల్లి శ్రీనివాసరావు అభినందించినట్లు సీఐ తెలిపారు.

రద్దీ సెంటర్లో ఆటో పల్టీ...

నగరంలో ఆటో డ్రైవర్ల ఆగడాలు పెరిగిపోతున్నాయి. చోరీలు చేయడంతో పాటు, అతివేగం కారణంగా ప్రమాదాలకు కారణమవుతున్నారు. స్థానిక ప్రకాశం భవన్ ఎదురుగా ఆటో అదుపుతప్పి మంగళవారం పల్టీ కొట్టింది. ముందు వెళ్తున్న మోటారు సైకిల్‌ను ఓవర్‌టేక్ చేయబోయి ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఆ సమయంలో ఆటోలో డ్రైవర్‌తో పాటు ఇద్దరు ప్రయాణికులు ఉన్నారు. అక్కడున్న ప్రజలు వెంటనే ఆటోలోని ప్రయాణికులను బయటకు తీశారు. పల్టీకొట్టిన ఆటోను పైకిలేపారు. ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. కాగా, ఆటోడ్రైవర్ వెంటనే ఆటోతో సహా ఉడాయించాడు. కానీ, పోలీసులు మాత్రం ఆటోడ్రైవర్‌ను అదుపులోకి తీసుకోలేదు. ప్రయాణికులు మరో ఆటోలో ఓ ప్రైవేటు వైద్యశాలకు వెళ్లి చికిత్స చేయించుకుని వెళ్లిపోయారు. ప్రమాదానికి గురైన ఆటో నంబర్ ఏపీ 27 టీఎక్స్ 8135 కాగా, దానిపై కోడే బ్రదర్స్ అని రాసి ఉంది.

డెంగీతో బాలిక మృతి

- అద్దంకి మండలం శంఖవరప్పాడులో ఘటన
- గ్రామంలోని ప్రతి ఇంట్లో జ్వరపీడితులే..


పూజిత మృతదేహం వద్ద విలపిస్తున్న బంధువులు


బాలిక మృతదేహం

శంఖవరప్పాడు (అద్దంకి రూరల్) : డెంగీతో బాలిక మృతిచెందిన సంఘటన అద్దంకి మండలంలోని శంఖవరప్పాడు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బిజ్జం హనుమారెడ్డి కుమార్తె పూజిత (9) రెండో తరగతి చదువుతోంది. బాలికకు నాలుగు రోజుల క్రితం జలుబు, జ్వరం రావడంతో స్థానిక ఆర్ఎంపీ వద్ద చూపించారు. ఆర్ఎంపీ సూచన మేరకు ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించి రెండు రోజుల పాటు వైద్యం చేయించారు. అయినప్పటికీ బాలిక పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి వైద్యుల సూచన మేరకు గుంటూరు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న బాలిక మంగళవారం మృతిచెందింది. ప్లేట్‌లెట్స్ సంఖ్య పూర్తిగా పడిపోయిందని, డెంగీ కారణంగానే బాలిక మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని బంధువులు వెల్లడించారు. వైద్యానికి రూ.1.50 లక్షలు ఖర్చుచేసినా తమ బిడ్డ బతకలేదంటూ బాలిక తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.

పారిశుధ్యం పడకేసి జ్వరంతో మంచంపట్టిన శంఖవరప్పాడు...

డెంగీతో బాలిక మృతిచెందిన శంఖవరప్పాడు గ్రామం జ్వరాలతో మంచంపట్టింది. గ్రామంలో పారిశుధ్యం పడకేయడం కారణంగా ప్రతి ఇంట్లో ఒకరిద్దరు జలుబు, జ్వరంతో అల్లాడుతున్నారు. గ్రామంలో కాలువలు సక్రమంగా లేకపోవడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మురుగునీరు రోడ్లపైకి చేరి దోమలు పెరిగాయి. దీనికితోడు గ్రామంలో పేడదిబ్బలు, అపరిశుభ్ర వాతావరణంతో ప్రతి ఇంట్లో ఎవరో ఒకరు జ్వరపీడితులుగా మారి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వ వైద్యం అందకపోవడం, గ్రామంలోని ఆర్ఎంపీ వద్ద చూపించుకున్నా తగ్గకపోవడంతో నరసరావుపేట, గుంటూరు, ఒంగోలులోని ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయించి ఆర్థికంగా గుల్లవుతున్నారు. ఈ నేపథ్యంలో డెంగీతో చిన్నారి మృతిచెందడంతో గ్రామంలో ఆందోళనకర వాతావరణం నెలకొంది.

మూడు ఇళ్లలో చోరీలు

- బంగారం, నగదు అపహరణ
- పోరుమామిళ్లపల్లిలో ఘటన


దొంగతనాలు జరిగిన గృహాలు


దొంగలు పగుల గొట్టిన బీరువా

కంభం : కంభం మండలంలోని పోరుమామిళ్లపల్లి గ్రామంలో దొంగలు రెచ్చిపోయారు. తాళం వేసి ఉన్న ఇళ్లనే లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడ్డారు. పక్కపక్కనే ఉన్న మూడు ఇళ్లలో పడి బంగారం, నగదు అపహరించారు. పూర్తి వివరాల్లోకెళ్తే... మండలంలోని చిన్నకంభం పంచాయతీ పరిధిలోని పోరుమామిళ్లపల్లి గ్రామంలో కంభం–గిద్దలూరు రోడ్డుకు ఆనుకుని ఉన్న మూడు ఇళ్లలో సోమవారం రాత్రి దొంగలుపడ్డారు. జక్కి రామాంజనేయులు ఐదు రోజుల క్రితం నంద్యాల వెళ్లగా, అతని ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు.. బీరువాలోని 4 బంగారు గాజులు, లాంగ్ చెయిన్, ఉంగరం, కమ్మలు (11 తులాలు), రూ.40 వేల నగదు అపహరించారు. ఆ ఇంటి పక్కనే ఉన్న జక్కి రాములమ్మ 15 రోజుల క్రితం హాస్పిటల్‌కు వెళ్లగా ఆ ఇంటి తాళం పగులగొట్టిన దొంగలు.. నేలపై పరుపు పరిచి బీరువాను దానిపై పడుకోబెట్టి పగులగొట్టారు. సామగ్రి మొత్తం చిందరవందరగా పడేసి ఉంది. మంగళవారం ఈ విషయం తెలుసుకున్న బాధితులు హుటాహుటిన గ్రామానికి బయలుదేరారు. వారు వస్తేగానీ, ఎంతమేరకు అపహరణకు గురైందో తెలుస్తుంది. ఆ పక్కనే ఉన్న పసుపులేటి లక్ష్మయ్య నెల క్రితం హైదరాబాదు వెళ్లగా, ఆ ఇంట్లో కూడా దొంగలుపడ్డారు. ఈ ఇంట్లో కూడా బీరువా పగులగొట్టి సామగ్రి చిందర వందరగా పడేసి ఉంది. వీరు కూడా సమాచారం అందుకుని గ్రామానికి బయలుదేరారు. వారు వస్తేగానీ, ఏ మేరకు చోరీ జరిగిందో తెలిసే అవకాశం ఉంది. చోరీ జరిగిన గృహాలను కంభం ఎస్సై రామానాయక్ పరిశీలించారు. చుట్టుపక్కల వారి నుంచి వివరాలు సేకరించారు. మధ్యాహ్నం క్లూస్‌టీం బృందం చేరుకుని వేలిముద్రలు సేకరించింది.

మద్యం మత్తుకు యువకుడు బలి

వివాహమైన ఒకటిన్నరేళ్లకే రోడ్డు ప్రమాదంలో మృతి


మృతిచెందిన ఈశ్వర్‌రెడ్డి


విలపిస్తున్న భార్య భాగ్యలక్ష్మి


టంగుటూరు (కొండపి) : మద్యం మత్తుకు ఓ యువకుడు బలయ్యాడు. వివాహమైన ఒకటిన్నర సంవత్సరానికే రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందాడు. ఆ వివరాల్లోకెళ్తే... కొండపి మండలం పెదకండ్లగుంట పంచాయతీ జాళ్లపాలెం గ్రామానికి చెందిన ఇరుగుల ఈశ్వర్‌రెడ్డి (24) చిన్నతనంలోనే తల్లిదండ్రులు మృతిచెందడంతో అవ్వాతాతల వద్ద పెరిగాడు. వ్యవసాయం, కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఒకటిన్నర సంవత్సరం క్రితం మర్రిపూడి మండలం దుగ్గిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మిని వివాహం చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు జాళ్లపాలెం నుంచి కొండపి వచ్చాడు. తిరిగి సాయంత్రం 6 గంటలకు ఇంటికి చేరాడు. మళ్లీ వెంటనే కొండపి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వచ్చాడు. బైక్‌పై కొండపి వెళ్లి మద్యం సేవించాడు. ఆ మత్తులో అర్ధరాత్రి సమయంలో బైకుపై వేగంగా ఇంటికి వెళ్తూ కొండపి–పెదకండ్లగుంట మధ్య చినకండ్లగుంట గ్రామ రెవెన్యూ సరిహద్దుల్లో అదుపుతప్పి రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ద్విచక్రవాహనంతో సహా రోడ్డు పక్కన గోతిలో పడిన ఈశ్వర్‌రెడ్డి.. అక్కడికక్కడే మృతిచెందాడు. మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో అటుగా వెళ్తున్న వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు విచారణ చేపట్టి వివరాలు సేకరించారు. వీఆర్వో నరసింహారావు శవ పంచనామా నిర్వహించగా, ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూటుగా మద్యం సేవించడమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా అంచనా వేశారు. పెళ్లయి రెండేళ్లు కూడా కాకుండానే భర్త మృతిచెందడంతో భార్య భాగ్యలక్ష్మి, బంధువులు భోరున విలపించారు.

ప్రకాశం | బుధవారం | ఆగస్టు | 23 | 2017

నీ బాట పూడ

రంగ స్థలంపై తిరుగు లేదు..

టంగుటూరి ప్రకాశం చిన్నతనంలోనే నటునిగా గుర్తింపు పొందారు. రాజమండ్రిలో చదువుతున్న సమయంలో పలు నాటకాల్లో నటించారు. తన గురువైన ఇమ్మానేని హనుమంతరావు నాయుడు కూడా పలు నాటకాల్లో పాల్గొన్నారు. చిలకమర్తివారి గయోపాఖ్యానంలో చిత్రలేఖగా, పారిజాతాపహరణంలో సత్యభామగా, సారంగధరలో రత్నాంగిగా, నలదమయంతి నాటకంలో దమయంతిగా నటించి మెప్పు పొందారు. కీచకవధ, ద్రౌపదీ పరిణయంవంటి నాటకాల్లో పలు పాత్రలు ధరించారు. ఒడిషాకు చెందిన శ్యామసుందర రాజగురు ప్రకాశం నటనకు మెచ్చి ఆయనకు 'రంగస్థల నక్షత్రం'అనే బిరుదును ప్రదానం చేశారు. అమలాపురంలో ప్రదర్శించిన గయోపాఖ్యానం నాటకంలో ప్రకాశం చిత్రలేఖ పాత్రతోపాటు అర్జునుని పాత్రకూడా రసవంతంగా పోషించి ప్రేక్షకులను అలరించారు.


ప్రకాశం నివసించిన ఐలాండ్ విల్లా

ఒంగోలులో తీపి గుర్తు

స్థానిక బాలాజీరావుపేటలో ప్రస్తుతం ఒక ప్రైవేట్ కళాశాల వెలసిన ప్రదేశంలో కొన్ని దశాబ్దాల క్రితం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం గారి సొంత భవనం ఐలాండ్ విల్లా నిర్మించారు. ఇక్కడా చాలా కాలం ఉన్నారు. జాతీయ విద్యాలయాన్ని కూడా నిర్వహించారు. ఐలాండ్ విల్లా అంటే ఆయనకు ఎంతో ఇష్టం. స్వాతంత్ర్య సమరంలో తన ఆస్తులను పోగొట్టుకోగా అందులో ఐలాండ్ విల్లా కూడా చేరింది. తరువాత ఆ భవనం పలు చేతులు మారింది. ప్రస్తుతం ఆ స్థలంలో ఒక ప్రైవేట్ కళాశాల నిర్మించినా గోడకు ఉన్న ఐలాండ్ విల్లా అనే శిలా ఫలకం మాత్రం నేటికీ గత చరిత్రను గుర్తు చేస్తూనే ఉంది.

ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా..


తొలుత టంగుటూరి ప్రకాశం నాటి రాజాజీ మంత్రివర్గంలో రెవెన్యూ శాఖ మంత్రిగా పనిచేశారు. తరువాత ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రయ్యారు. 1953 అక్టోబరు 1న కర్నూలు రాజధానిగా ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్య మంత్రిగా వ్యవహరించి రాష్ట్రాభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. 1955లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఒంగోలు ఎమ్మెల్యేగా గెలిచారు. పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలతో నిత్యం సంబంధాలు కొనసాగిస్తూ ప్రజల మనిషిగా పేరొందిన ప్రకాశం 1957 మే 20న మరణించారు.

ప్రకాశం జిల్లా ఏర్పాటు

1970 ఫిబ్రవరి 2న ఒంగోలు జిల్లా ఏర్పాటైంది. కాగా 1972 మే నెలలో టంగుటూరి ప్రకాశం శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఒంగోలు జిల్లాను ప్రకాశం జిల్లాగా మార్పు చేశారు. రాష్ట్రంలో ఒక వ్యక్తి పేరుతో జిల్లా ఏర్పాటు కావడం ప్రకాశంతోనే ప్రారంభమైంది. ప్రకాశం భవనం ముందు భాగంలో ప్రకాశం పంతులు కాంశ్యవిగ్రహాన్ని అప్పటి రాష్ట్ర గవర్నర్ కె.సి అబ్రహం ఆవిష్కరించారు. ప్రధాన పరిపాలనా భవనానికి ప్రకాశం భవనం అనే పేరు పెట్టారు.

అది బ్రిటిష్ నిరంకుశ పాలనా సమయం
ఈ గాలి మనది.. నీరు మనది.. నేల మనది
కానీ పెత్తనం తెల్ల దొరలది..
అన్నిటికీ పన్ను కట్టాలి..
చివరకు ఉప్పుకు కూడా!
అందుకే ఓ తెలుగు గుండె మండింది
ఒంగోలు జిల్లా తేజం
నారసింహ అవతారం ఎత్తింది
సింహమై గర్జించింది.. వలస పాలకుల తుపాకీ
బుల్లెట్లకు వణుకు పుట్టించింది
...
ప్రకాశం.. నిత్యం జిల్లా ప్రజల నాలుకలపై
నాట్యం చేసే
ఈ పేరు టంగుటూరి ప్రకాశం పంతులుది
దేశంకోసం తన సర్వస్వం త్యాగం చేశారు
ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా
సేవలందించి తనువు చాలించారు.
నేడు ఆయన జయంతి
ఒక్కసారి ఆ అమరవీరుడ్ని తలచుకొని
నివాళులర్పిద్దాం!

–ఒంగోలు కల్చరల్



- స్వాతంత్ర్యోద్యమంలో
- దేవరంపాడుతో ఆయ
- నేడు ఆంధ్రకేసరి టంగ

బిలియర్డ్స్ ట

టంగుటూరి ప్రకాశ
జ్ఞాపకార్థం 1938 వ
కరించారు. ఒంగో
సివిఎన్ రీడింగ్

సంకల్ప

రాజమం
కవిత్రయ
పోతన
అయ
పో

నిస్వార్థ, నిరుపమాన దేశభక్తి యోధునిగా, గొప్ప పాలనా దక్షునిగా, ప్రజాహృదయ విజేతగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం చరిత్రలో నిలిచిపోయారు. ఒంగోలుకు సమీపంలోని వినోదరాయునిపాలెంలో తన మేనమామ ఇంట 1872 ఆగస్టు 23న గోపాలకృష్ణయ్య, సుబ్బమ్మ దంపతులకు ఆయన జన్మించారు. వల్లూరు, ఒంగోలు, రాజమండ్రి, ఇంగ్లాండ్‌లలో ప్రకాశం విద్యాభ్యాసం సాగింది. సైమన్ కమిషన్ రాక సందర్భంగా మద్రాసులో ప్రకాశం చూపిన సాహసం ప్రజల హృదయాల్లో నిలిచిపోయింది.


హడావుడిగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు


ప్రధాన రోడ్డుకు అడ్డుగా ఉన్న ఇసుక దిబ్బలు

'ప్రకాశం' ఆత్మకు అవమానం

- గ్రామాభివృద్ధికి ఇచ్చిన హామీల అమల్లో అలసత్వం
- జయంతి రావడంతో హడావుడిగా పనులు
- నేడు వినోదరాయునాపాలెంలో జయంత్యుత్సవాలు

నాగులుప్పలపాడు: ప్రకాశం పంతులు నడిచిన నేల పాలకుల గారడీ హామీలతో మూగగా రోదిస్తోంది. ఆయన జయంత్యుత్సవాలను అధికారికంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో నాగులుప్పలపాడు మండలం వినోదరాయునిపాలెం గ్రామంలో మూడేళ్లుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు పరకాల ప్రభాకర్ కూడా హాజరవుతున్నారు. స్మార్ట్ గ్రామంగా తీర్చి దిద్దుతామని, నిధులు అధికంగా వెచ్చించడంతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ నిర్మిస్తామని హామీలు ఇచ్చారు. ప్రకాశం పంతులు మ్యూజియం ఏర్పాటు చేసి పాఠశాల ఆవరణలో ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ సలహాదారునితో పాటు జిల్లా కలెక్టర్, మంత్రులు చెబుతూనే ఉన్నారు.

అసంపూర్తిగా..

బుధవారం ప్రకాశం పంతులు 146వ జయంతి కార్యక్రమాలు గ్రామంలో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. అయితే వారి హామీలు గుర్తు కొచ్చినట్లున్నాయి. అందుకే వారం నుంచి హడావుడిగా ఉపాధి పథకం నిధులతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఇవి కూడా పాఠశాలకు వెళ్లే మార్గంలోనే ఏర్పాటు చేశారు. జయంత్యుత్సవాల పేరుతో క్యూరింగ్ కాకుండానే కట్టలు తొలగిస్తున్నారు. దీనిని బట్టి ఆ రోడ్లు ఎంత నాణ్యతతో వేశారో ఇట్టే అర్థమవుతోంది. ఈ నిర్మాణాల మధ్య గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. వీటిని సరి చేయడానికి చాలా కాలం పడుతుంది. ప్రహరీ గురించి ప్రశ్నలు వస్తాయనే ఉద్దేశంతో తాత్కాలికంగా పిల్లర్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం అయిన తరువాత ఈ నిర్మాణం ఎంత మేర సాగుతుందో, దీనిని పర్యవేక్షణ ఏమౌతుందోనని గ్రామస్తులకు అనుమానంగానే ఉంది.

విగ్రహం లేదా?

పాఠశాల ఆవరణలో పంతులు గారి కాంస్య విగ్రహ ఏర్పాటుకు గత ఏడాది జయంతి కార్యక్ర

...ోటు!

సర్వం త్యాగం చేసిన ప్రకాశం

...న అనుబంధం శాశ్వతం

...ుటూరి ప్రకాశం 146వ జయంతి

ఉప్పు సత్యాగ్రహానికి వేదికగా..

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం ధైర్యసాహసాలు, త్యాగ చరితకు సజీవ తార్కాణం దేవరంపాడు. ఒంగోలు మండలంలోని దేవరంపాడు గ్రామం ఉప్పు సత్యాగ్రహంతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. మహాత్మాగాంధీ 1930లో ప్రారంభించిన ఉప్పు సత్యాగ్రహంలో ప్రకాశం, ఆయన భార్య హనుమాయమ్మ పాల్గొన్నారు. ఉప్పు రాజుగా పేరొందిన సాగి విజయరామరాజు తదితరులు తమ పౌరుషప్రతాపాలను, దేశభక్తిని చాటిచెప్పారు. కాగా నాడు కనపర్తిలో నాణ్యమైన ఉప్పు పండడంతోపాటు అక్కడ ప్రభుత్వ గోదాములు ఉండటంతో సత్యాగ్రహులు వాటిపై దాడి చేశారు. ఈ సమయంలో దేవరంపాడులోని ప్రకాశం పంతులుకు చెందిన భవనాన్ని వారు శిబిరంగా ఉపయోగించుకున్నారు. ఉప్పు సత్యాగ్రహం విజయవంతమైనందుకు గుర్తుగా అక్కడ 1935 నవంబరు 21న అప్పటి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్రప్రసాద్ విజయ స్థూపాన్ని ఆవిష్కరించారు. ఆ సందర్భంగా ప్రకాశం తనకు గల భవనాన్ని, పొలాన్ని ట్రస్టుకు దానంగా ఇచ్చారు. అలాగే గ్రంథాలయోద్యమానికి కూడా ప్రకాశం తన తోడ్పాటునందించారు.

...టేబుల్ బహూకరణ..

...ం పంతులు తన గురువైన ఇమ్మానేని హనుమంతరావు నాయుడు ...మార్చి 8న బిలియర్డ్స్ టేబుల్‌ను స్థానిక సి.వి.ఎన్ రీడింగ్ రూంకు బహూ...ులలో మిగిలి ఉన్న ప్రకాశం ఆనవాలు ఈ బిలియర్డ్స్ టేబుల్ ఒక్కటే. ...రూం అధ్యక్షునిగా కూడా ప్రకాశం కొంతకాలం వ్యవహరించారు.



ప్రకాశం బహూకరించిన బిలియర్డ్స్ టేబుల్

...ం నెరవేరలేదు..


...డ్రి మున్సిపల్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కాలంలో ప్రకాశంకు ఒక కోరిక కలిగింది. ...యంగా పేరొందిన నన్నయ్య, తిక్కన, ఎర్రనల విగ్రహాలతోపాటు భాగవతకర్త ...న విగ్రహాన్ని రాజమండ్రిలో ఏర్పాటు చేయించాలని ఆయన ఆకాంక్షించారు. ...యితే తరువాత ఆయన జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలు , స్వాతంత్ర్య ...పోరాటంలో పాల్గొనవలసి రావడం, నిరంతర రాజకీయాలు అందుకు అవరోధంగా ...నిలిచాయి. ఈ విషయాన్ని ఆయన తన స్వీయచరిత్రలో అక్షర బద్ధం కూడా చేశారు. ...ప్రకాశం అభిమానులైనా పూనుకుని ఆ విగ్రహాలను రాజమండ్రిలో ఏర్పాటు చేస్తే ఆయన కల నెరవేరుతుంది.

తుపాకులకు గుండె చూపారు

ప్రకాశం పంతులు నాటి స్వాతంత్ర్య సమరంలో ధీశాలిగా గుర్తింపు పొందారు. సైమన్ కమీషన్ మద్రాసు వచ్చినప్పుడు సైమన్ గోబ్యాక్ అంటూ దేశీయులు నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో బ్రిటిష్ కాల్పుల్లో ఒక యువకుడు చనిపోవడంతో మృతదేహాన్ని తీసుకురావడానికి ఎవరూ ముందుకు రాలేదు. దీంతో ప్రకాశం పంతులు కదిలారు. ఓ సైనికుడు తుపాకీతో కాల్చబోగా ప్రకాశం తన ఛాతీపై ఉన్న చొక్కాను విప్పి 'కాల్చండిరా' అంటూ ముందుకెళ్లారు. ఆనాటి సంఘటన దేశంలోని యువకుల్లో ఉత్తేజాన్ని నింపింది. టంగుటూరి ప్రకాశం పంతులుకు ఆంధ్రకేసరి అనే బిరుదు తెచ్చిపెట్టింది. కృష్ణా పత్రిక సంపాదకుడు ఎం.కృష్ణారావు, వెంకటనరసింహం పంతులు ఆంధ్రకేసరి అనే బిరుదు అధికారికంగా ప్రదానం చేశారు. న్యాయవాదిగా ప్రకాశం కూడబెట్టిన సొమ్మంతా స్వాతంత్ర్య ఉద్యమం కోసమే ఖర్చు చేశారు. వృద్ధాప్యంలో దేవరంపాడు చేరుకొని గుండ్లకమ్మ నది ఒడ్డున చిన్న కుటీరం నిర్మించుకొని గడిపారు. ఇది గమనించిన దేవరంపాడు రాజుల కుటుంబాలు, స్వాతంత్ర్య సమరయోధులు 10 ఎకరాల మామిడి తోటను ఆయనకు బహుమానంగా ఇచ్చారు. ఇక్కడే ఏకశిల విజయ స్థూప నిర్మాణం జరిగింది.



విజయ స్థూపం



Reg. No.

GRAMA SWARAJYAM

గ్రామస్వరాజ్యమ్

జాతీయ వారపత్రిక

VILLAGE

REPUBLIC

Editor:—T. PRAKASAM.

PRAJA PATRIKA

ప్రజాపత్రిక

ప్రకాశం నిర్వహించిన పత్రిక

మాల్లోనే ఒంగోలు డెయిరీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు. అయితే మంగళవారం సాయంత్రానికి కూడా కాంస్య విగ్రహ ఏర్పాటుకు పనులు పూర్తి కాలేదు. ప్రకాశం పంతులు స్మారకం మ్యూజియం ఏర్పాటు గురించి ఇంత వరకు ఊసే లేదు. హడావుడిగా పనులు చేస్తుండటంతో గ్రామంలోకి ప్రవేశించే ప్రధాన మార్గం పక్కన ఇసుక, కంకర డంపింగ్ ఏర్పాటు చేశారు. మూడేళ్లుగా ఇస్తున్న హామీలు ఎప్పటికి పూర్తి అవుతాయో చూడాల్సిందే.

వినోదరాయునిపాలెంలో ఐ.టి.ఐ కాలేజీ, మహిళా శిక్షణ ప్రాగణం రూపొందిస్తామని.. పర్యాటక కేంద్రంగాను మారుస్తామని కూడా పాలకులు హామీలు ఇచ్చారు. అయితే అసలు విజయ స్థూపం దగ్గరకు వెళ్లేం దుకు ఉన్న మార్గం అధ్వానంగా ఉంది. వర్షం వస్తే నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.



ప్రహరీ లేని వినోదరాయునిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల




మంగళవారానికి కూడా తొలగించని పాఠశాలకు వెళ్లే రోడ్డుపై నీరు



ఈవినింగ్ రాగా!

అటు అమెరికాలో నిన్న సూర్యుడు నల్లబడ్డాడు. దాదాపు 100 ఏళ్ల తరువాత గ్రహణం దెబ్బకు మూతి ముడుచుకున్నాడు. వెంటనే తేరుకున్నాడు. వయా జపాన్ ఇండియాకి వచ్చేశాడు. నెమ్మదిగా ఒంగోలును తాకాడు. మళ్లీ చీకటి పడే వేళొచ్చింది. ముందుగా సాయం సంధ్యవేళ పలకరించింది. ఇంకేం నిన్నటి అవమానం మరచిన భానుడు మళ్లీ తేరుకుని తన అందాలను ఒంగోలు నగరంపై వెదజల్లాడు. ఆరంజ్ రంగులో అబ్బురపరిచాడు. ఈ దృశ్యాలను 'సాక్షి' కెమెరామేన్ క్లిక్‌మనిపించాడు.





ఆనంద హిమాలయం!

ఒంగోలు కల్చరల్: విజయవాడ యూత్ హాస్టల్ ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి 15 వరకు శ్రీనగర్‌తో పాటు సింధూ నది పుట్టుక స్థానం, హిమాలయాల సందర్శన సాహస యాత్ర చేపట్టారు. దీనిలో స్థానిక శాంతివనం విద్యాసాంస్కృతిక సంస్థ కన్వీనర్, పి. గుడిపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ప్రముఖ నవలా రచయిత మంచికంటి వెంకటేశ్వర రెడ్డి కూడా పాల్గొన్నారు. శ్రీనగర్‌లో జగద్గురు ఆదిశంకరాచార్యులు నిర్మించిన శివాలయంతో పాటు సింధూ నది పుట్టుక స్థానం, హిమాలయాల్లోని పురాణ ప్రాశస్త్యం కలిగిన సరస్సులు, లోయలు తదితర ప్రాంతాలను సభ్యులు సందర్శించారు. 14 వేల అడుగుల ఎత్తైన పర్వతాలను అధిరోహించారు. అద్భుత ప్రకృతి సౌందర్యాన్ని తనలో దాచుకున్న హిమాలయాలను, అక్కడి వింతలు.. విశేషాలను చూసిన తరువాత భారత దేశం ఎంతటి మహోన్నతమైనదో తెలిసివచ్చిందని మంచికంటి మంగళవారం 'సాక్షి'తో పేర్కొన్నారు. ఈ సాహస యాత్ర తన జీవితంలోనే మరపురాని అనుభూతిని పంచిందన్నారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి సాహస యాత్రల్లో పాల్గొని భారత దర్శనం చేయాలని కోరారు.



హిమాలయాల్లో పకృతి సొగసు..



మంచికంటి వెంకటేశ్వర రెడ్డి

ప్రకాశం । బుధవారం । ఆగస్టు । 23 । 2017 సాక్షి

ప్రపంచ పర్యాటక దినోత్సవం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఒంగోలు: ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీ టూరిజం అథారిటీ సహకారంతో ఏఎన్‌యు పాలకమండలి సభ్యులు టీఎస్ఎస్ సింగ్, డాక్టర్ హైమావతిలు స్థానిక ఏఎన్‌యూ పీజీ సెంటర్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీజీ , డిగ్రీ విద్యార్థులకు పర్యాటక రంగ అభివృద్ధి కోసం నిర్వహించనున్న ఈవెంట్స్ గురించి వివరించారు. పర్యాటక రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా అభివృద్ధి చేయబోతోంది, విద్యార్థులకు దానివల్ల కలిగే ప్రయోజనాలను , ఉద్యోగ అవకాశాలు గురించి వివరించామన్నారు. ఈ ఈవెంట్స్‌లో మిక్కిలిగా విద్యార్థులు పాల్గొని బహుమతులు, సర్టిఫికెట్లు అందుకోవాలని సూచించారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీఎస్ఎస్ సింగ్, డాక్టర్ హైమావతి

సాక్షి క్లాసిఫైడ్స్

Education

దూరవిద్య ద్వారా 10th /ఇంటర్/డిగ్రీ

■డైరెక్ట్,10th/ఇంటర్‌వన్‌సిట్టింగ్ నాగార్జునయూని॥ ద్వారా B.A, B.Com, B.Sc., M.A.(All), M.Sc (All), B.LiSc, M.LiSc, ఎగ్జామ్స్ Dec-2017 లాస్ట్ డేట్ 31-8-17. ప్రకాశం అకాడమి. Opp: మున్సిపల్ ఆఫీసు, ఒంగోలు. ✆ 70936 21555. [O-595444]

FREE BANK COACHING

■Uma's Talent Sprint - Ongole వారి వినాయక చవితి మెగా ఆఫర్. ఫ్రీ కోచింగ్ & ఫ్రీ ఆన్‌లైన్ టెస్ట్స్ ఫర్ బ్యాంక్స్ లాస్ట్‌డేట్ 25-8-17 ✆ 96521 71317, 91821 73177 [O-595274]

ఉచిత శిక్షణ

■AP.Govtద్వారాట్యాలీ,DTP,టైలరింగ్ (స్త్రీలకు) నేర్పించి జాబ్‌కల్పించబడును. టైలరింగ్ నేర్పించబడును. నేర్చుకున్న వారికి కుట్టుమిషన్ ఫ్రీగా ఇవ్వబడును. ఫ్రీ హాస్టల్ + ఫ్రీ భోజనం కలదు. K.K. కంప్యూటర్స్, ఒంగోలు ✆ 99081 54462 [O-595280]

HOME TUTIONS

■Home Tutions available JEE - Main / Neet by Experienced Faculty For Inter Ist & IInd yr - Phy, Maths, Chem,✆ 81858 52681, 81796 82039 [O-595267]

Real Estate

PLOT FOR SALE

■చిలకలూరిపేటకు 8 Km, మార్టూరుకు 3 Km, NH-16 (Old NH-5) దగ్గరగా DTCP వారి అప్రూవుడ్ ప్లాట్లు తక్కువ ధరకు అమ్మబడును. లోను/ వాయిదాల సౌకర్యం కలదు. Ph: 99499 11691 [G-617312]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

BUILDING FOR SALE

■ఒంగోలు M.M. డొంక మర్రిచెట్టు దగ్గర అక్షర టవర్స్ అపార్ట్‌మెంట్ ప్రక్కన, కార్ పార్కింగ్, 100% వాస్తు (G+1) ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మబడును. రెడీటూ ఆక్యూపై. S.S.S. హోమ్స్ ఒంగోలు ✆ 97039 98899, 82470 36376 [O-595271]

LAND FOR SALE

■పొలం అమ్మబడును. ప్రకాశం జిల్లా అద్దంకి (మండలం) నుండి శింగరకొండ పోయే రోడ్డు నందు ఆంజనేయస్వామి గుడి(గోపాలపురం)కి దగ్గరలో, చెన్నై-నార్కెట్‌పల్లి హైవే, ప్రముఖ విద్యాలయాల ప్రక్కన, ఇండియన్ పెట్రోల్‌బంక్‌కు దగ్గరలో రోడ్డుకు ఆనుకొని 1.17 సెంట్లు పొలం మరియు ఎదురుగా 1.26 సెంట్లు, 60 సెంట్ల పొలం విడివిడిగా అమ్మబడును. కమర్షియల్ మరియు ఇంటి నిర్మాణానికి, అపార్ట్‌మెంట్స్, హాస్పిటల్స్‌కు అనువుగా యున్నది. సంప్ర॥ పసుపులేటి సుబ్బారావు ✆ 9848005889, 8187808384, 9394833394 [G-990]

అద్దెకు కావలెను

■Looking For 8,000Sft Commercial Space Training Center at Chirala & Narasaraopet ✆ 94934 05931, 98662 76544, 040-40320320 [O-595281]

TO-LET

■ఒంగోలులో K.B.రెస్టారెంట్(ఈస్ట్)వెనుక సంతపేట, సాయిబాబా మందిరం దగ్గరగల శ్రీనిధి అపార్ట్‌మెంట్‌లో 4thఫ్లోర్, రూమ్ నెం.401 ఫ్లాట్ (3బెడ్‌రూమ్స్) అద్దెకివ్వబడును.✆9949112401 [O-595273]

Services

BUSINESS OFFER

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 70366 81069. [B-609466]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6185]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0059]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 99088 18688 [B-513]

కొవ్వొత్తుల తయారి

■ శ్రీ మాధా క్యాండిల్స్ రోజుకు అధిక ఆదాయం సంపాదించుకోవచ్చు. ముడి సరుకు మేమే ఇస్తాం. బై బ్యాక్ మేమే కొంటాం. నో చార్జెస్ సంప్ర: 7550173997, 7550173998 [C-852033]

HEALTH CARE

■బొల్లి, తెల్లమచ్చలు, సొరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితంగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647, 79953 92747 [G-597359]

CELLPHONE MECHANISM



■సెల్‌ఫోన్ మెకానిజంలో అత్యుత్తమ శిక్షణ 2నెలల్లో రోజుకి 2గం॥లు తెలుగులో నేర్పబడును. పూర్తిగా పాడైన సెల్‌ఫోన్స్ కూడా రిపేరు చేయబడును. SBMC, Ong ✆ 9949299482 [O-595445]

■సొంతంగా షాపు పెట్టుకునే విధంగా సెల్‌ఫోన్ రిపేరు రెండు నెలలలో తెలుగులో నేర్పబడును. 100%ప్రాక్టిస్. సచిన్ సెల్ టెక్నాలజీస్, బ్రాడీపేట, 3వలైను. గుంటూరు 9849807659 [G-597314]

ASTROLOGY

■జరిగింది, జరగబోయేది, జరగబోతుంది, ప్రేమ, కోర్టు, కుటుంబ ఏ సమస్యలు ఉన్న ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. సంప్ర : రాజు కోయ దొర, ట్రంక్‌రోడ్డు, ఒంగోలు ✆ 97048 34306 [B-0049]

Wanted

■భైరవ యాడ్స్ నందు ఏజెంట్‌గా పనిచేస్తూ అధిక ఆదాయం పొందండి. మార్కాపురం ఆఫీసు నందు స్టాఫ్ కావలెను. ఏజెన్సీ కావల్సినవారు మరియు పూర్తిసమాచారం కొరకు సంప్ర ✆ 90303 06129 [O-595443]

■ కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు లేడీ సేల్స్ మేనేజర్స్ కావలెను. Age : 18-35 yrs, (P/F Time) మంచి జీతం, వాహన సదుపాయం కలదు. Espionage Technologies ✆ 0866-6624959, 92462 92679 [B-451]

■ సిస్టమ్స్ గ్రూప్ కం॥ నందు పనిచేయుటకు 37మంది కావలెను. వ: (18-30), అ: (10th - P.G.) సంపా: 9000 - 20,000/-. Cont: రజని. 90323 23256, 73962 73787 [V- 353]

■ఉద్యోగాలు: మీ సొంత జిల్లా మండలాల్లో D.O ఉద్యోగాలకై 10th to డిగ్రీ గల స్త్రీ/పు॥ కావలెను. జీతం 8500వేలు వెంటనే ఫోన్/ మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. శ్రీనివాస గ్రూప్స్ వరంగల్ సెల్: 7893866238 [WA-545]

■గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు శుభవార్త. మా కంపెనీ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. అః 10thఆపైన, వః18 నుండి. సంప్ర॥ 95811 27014, 75697 12197 [G-611918]

■7th to డిగ్రిపాస్/ఫెయిల్ అయిన 18 మంది స్త్రీ/పురుషులకు మా కంపెనీలో ఉద్యోగాలు కలవు. జీతం 9000/- బోనస్ 3500/- + ఫ్రీరూమ్. 29 సం॥లోపు వారు సం॥ సింధు ప్రమోషన్స్ జిల్లా కోర్టు ఎదురుగా ఒంగోలు. 90006 86861 [R-840479]

■SCB చికెన్ & మటన్ స్టాల్ నందు పని చేయుటకు అనుభవము గల కట్టర్లు కమ్ డ్రస్సింగ్ చేయువారు కావలెను. జీతం : 12,000/- రూం + భోజనం ఫ్రీ. ఆసక్తిగల వారు తమ బయోడేటా + ఆధార్ కార్డుతో ఇంటి పెద్దవారిని తీసుకొని నేరుగా సంప్రదించండి. 26-8-2017 లోపు జాయిన్ అయ్యే వాళ్ళు మాత్రమే ఫోన్ చేయండి. సంజయ్ గాంధీ నగర్, పొదలకూరు రోడ్, నెల్లూరు. ఫోన్ : 0861- 2327867, 97004 27869. [NA-9691]

■శ్రీ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ సొసైటీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హతఃడిగ్రీ ✆ 98853 98774 [G-993]

■మెకానిక్స్ ఐటిఐ చదివినవారు సైకిల్స్ మరియు ఫిట్‌నెస్ ఎక్విప్‌మెంట్ ఫిట్టింగ్ చేయుటకు కావలెను.స్మార్ట్‌లైఫ్ షోరూమ్ (బి.ఎస్.ఎ. హెర్క్యులెస్) మంగమూరు రోడ్డు, ఒంగోలు. 79972 33311 [G-131]

■ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో నిమిత్తం లేకుండా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ఇవ్వబడును. సంప్రః94907 89174, 91332 95777 [G-597439]

■NMR రిసార్ట్స్ & డెవలపర్స్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ స్టాఫ్ M/F కావలెను. అ:8thఆపైనా, మంచి జీతం సంప్ర✆8977334757, 9640015088 [G-597440]

■ విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు మార్కాపురం, పొదిలిలలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: డిగ్రీ, మంచిజీతం + ఇన్సెంటివ్స్ + అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పైప్రాంతాలవారికి ప్రాధాన్యత. ✆ 83675 56999, 80961 85999 [B-574]

■Wanted Teachers to 1st to 7th Classes Hindi, P.E.T & Kerala Teachners for E/M. Sri Ram School, Sri Nagar, 2nd Line, Ongole. ✆ 98491 07773, 282205. [O-595269]

ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చూడాలి

- కథనాలకు స్పందించిన కలెక్టర్ వినయ్‌చంద్
- వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

ఒంగోలు టౌన్

సాక్షి ఎఫెక్ట్..

జిల్లాలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్‌చంద్ ఆదేశించారు. 'సాక్షి' దినపత్రిక టాబ్లాయిడ్‌లో సోమవారం ప్రచురితమైన 'డెంగీ ట్రెరర్', 'జ్వరాల వల్లాపల్లె', 'దారంవారిపాలెంలో వైరల్ జ్వరాలు' అంటూ ప్రచురించిన మూడు కథనాలకు ఆయన స్పందించారు. జిల్లావ్యాప్తంగా పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి దోమలు వృద్ధి చెందకుండా నియంత్రించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. డెంగీ, మలేరియా జ్వరాలు వ్యాపించకుండా ఎప్పటికప్పుడు గ్రామాలను సందర్శించి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించి వారు ఆందోళనకు గురికాకుండా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని ఆదేశించారు.

హనుమంతునిపాడులో తాగునీటి సమస్యను పరిష్కరించాలి

హనుమంతునిపాడు మండలంలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్‌చంద్ ఆదేశించారు. 'సాక్షి' దినపత్రిక జిల్లా టాబ్లాయిడ్‌లో ఈ నెల 21వ తేదీ ప్రచురితమైన 'దాహం తీరే దారేది' కథనానికి ఆయన స్పందించారు. హనుమంతునిపాడు మండలంలోని సీతారాంపురం ఎస్సీకాలనీ, కుడుములకుంట, వెంగపల్లి గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ సంజీవరెడ్డిని ఆదేశించారు. ఇకపై ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే తక్షణం స్పందించి వాస్తవ పరిస్థితులను గమనించి పరిష్కరించాలని సూచించారు.

8 వేల మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

– ఒంగోలు ఫ్రెండ్స్ క్లబ్ నిర్వాహకుల వెల్లడి



వాల్‌పోస్టర్స్‌ను ఆవిష్కరిస్తున్న ఒంగోలు ఫ్రెండ్స్‌క్లబ్ సభ్యులు

ఒంగోలు కల్చరల్ : పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను ప్రజలకు చాటిచెప్పడంలో భాగంగా ఈ నెల 24న ఒంగోలులోని 25 ప్రాంతాల్లో 8 వేల మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఒంగోలు ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు తాతా బదరీ వెల్లడించారు. మంగళవారం స్థానిక తాతా కల్యాణ మండపంలో ఏర్పాటైన కార్యక్రమంలో మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణీ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. గత కొన్ని సంవత్సరాలుగా తమ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక ప్రతిమలను ఉచితంగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలపాటి విష్ణువర్ధనరావు, గుర్రం బదరీ, బియ్యపు విజయకుమార్, నేరెళ్ల శ్రీనివాసులు, గుర్రం కృష్ణ, గుర్రం బదరీ, అన్నకోట శ్రీనివాసరావు, మోదుకూరి శ్రీనివాసరావు, కోడూరి కిషోర్, పువ్వాడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ అసోసియేషన్ కేంద్ర కమిటీ సభ్యుడిగా నాగేశ్వరరావు



నాగేశ్వరరావు

ఒంగోలు: ఫెన్సింగ్ అసోసియేషన్ కేంద్ర కమిటీ సభ్యుడిగా ప్రకాశం జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.నాగేశ్వరరావును ఎన్నుకున్నట్లు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని రాయపూర్ పట్టణంలో జరిగిన ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా స్పెషల్ జనరల్ బాడీ మీటింగ్‌లో జరిగిన ఎన్నికలలో తనకు ఈ పదవి దక్కిందని తెలిపారు.

నేడు మండలి బుద్ధప్రసాద్, పరకాల ప్రభాకర్ రాక

ఒంగోలు: రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్ , రాష్ట్ర ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్‌లు బుధవారం జిల్లాలోని పలు కార్యక్రమాల్లో హాజరవుతున్నట్లు కలెక్టర్ వి.వినయ్‌చంద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు నాగులుప్పలపాడు మండలం వినోదరాయునిపాలెంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు అక్కడ నుంచి బయల్దేరి గుంటూరుకు వెళతారని తెలిపారు.

తైవాన్ జామ సాగుతో అధిక దిగుబడి

ఉద్యాన రిటైర్డ్ హెచ్‌వో కాకర్ల విష్ణుమూర్తి

ఒంగోలు టూటౌన్ : జిల్లాలోని పలు ప్రాంతాల్లో జామ తోటలు సాగు చేస్తున్నారు. ఈ పంటకు వివిధ రకాల పురుగులు, తెగుళ్ల ఆశిస్తున్నాయి. కొద్దిపాటి సస్యరక్షణ చర్యలు పాటిస్తే జామలో లాభాలు ఆర్జించవచ్చని ఉద్యానశాఖ రిటైర్డ్ హెచ్‌వో కాకర్ల విష్ణుమూర్తి సూచించారు. జామ రైతులు ఎప్పటికప్పుడు తోటలను పరిశీలిస్తూ ఉండాలని సూచిస్తున్నారు.

జామ సాగు చేసే ప్రాంతాలు:

జిల్లాలో 450 నుంచి 600 ఎకరాల్లో జామ తోటలు సాగవుతున్నాయి. ముఖ్యంగా పొదిలి, దర్శి ప్రాంతాలతో పాటు మద్దిపాడు మండలం ఇనమనమెళ్లూరు, కీర్తిపాడు, ఆయా చుట్టుపక్కల గ్రామాల్లో సాగవుతుంది. తీరప్రాంత మండలాలైన కొత్తపట్నం, చిన్నగంజాం, పందిళ్లపల్లి, వేటపాలెం మండలాల్లో కొంత సాగవుతోంది.

పండు ఈగ ఉధృతి:

కాయలు పక్వానికి రాగానే పండు ఈగ ఉధృతి ఎక్కువగా ఉంటుంది. 2 మిల్లీ లీటర్ల మిథైల్ యూజినాల్, 3 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను లీటరు నీటిలో కలిపి ద్రావణాన్ని తయారు చేయాలి. ఒక్కో ప్లాస్టిక్ పళ్లెంలో 200 మి.లీ ద్రావణాన్ని పోయాలి. తోటలో అక్కడక్కడా చెట్లకొమ్మలకు వాటిని వేలాడదీయాలి. మగ ఈగలు వీటిని ఆకర్షించి ద్రావణంలో పడి చనిపోతాయి. 2 మి.లీ మలాథియన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. తోటలో పండుఈగ ఆశించి రాలిపడిన కాయలను ఏరివేసి నాశనం చేయాలి.

కాయతొలిచే పురుగుకు చెక్:

పురుగు చెట్ల మొదళ్లలోకి తొలుచుకొనిపోతుంది. పురుగు విసర్జించిన పదార్థం రంధ్రాలను నింపుకొని ఉంటుంది. ఈ రంధ్రాలను శుభ్రం చేసి ఇనుప చువ్వలతో పురుగును చంపి వేయాలి. రంధ్రాల్లో పెట్రోలు, కిరోసిన్ తడిసిన దూదిని ఉంచాలి. కార్బోఫ్యూరాన్ గుళికలు రంధ్రాల్లో వేసి రేగడి మట్టితో పూడ్చాలి.



రసాన్ని పీల్చే తెల్లదోమ:

తెల్లదోమ ఆకులపై చేరి రసాన్ని పీల్చుతాయి. ఆకులు ఎర్రబడి ముడతలు పడతాయి. దీని నివారణకు జిగురు పూసిన పసుపు రంగు డబ్బాలను రాత్రుల్లో తెల్లదోమ ఆశించిన చెట్ల వద్ద ఉంచాలి. వేపనూనె 0.5 మి.లీటర్లను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

పిండినల్లి నివారణ:

కొమ్మల చివర కాయలను ఆశించి రసాన్ని పీల్చుతాయి. కాయలు, ఆకులు రాలిపోతాయి. ఇవి జిగురు పదార్థాన్ని విసర్జించడం వల్ల మసి తెగులు వస్తుంది. వీటి నివారణకు అక్షింతలు పురుగు బదనికలను తోటలో విడుదల చేయాలి. ఎసిఫేట్ గ్రాము, లేదా డైక్లోరోవాస్ 1 మి.లీటరును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.



తెగుళ్లు:

ఎండు తెగుళ్లు:

వేరుపై తెగులు ఆశించిన కొద్ది కాలంలో చెట్టుపై నుంచి కిందకు ఎండిపోతుంది. చౌడు భూముల్లో ఈ తెగులు ఎక్కువగా వ్యాపిస్తుంది. దీని నివారణకు ఒక్కో మొక్కకు కిలో చొప్పున సున్నం లేదా జిప్సం, పచ్చిరొట్ట ఎరువు లేదా పశువుల ఎరువును ఎక్కువగా వేసుకోవాలి. మొదళ్లలో కార్బండిజం గ్రాము లీటరు నీటిలో కలిపి తడపాలి. 14 రోజుల తరువాత ఎండుటాకులను గుంతలో వేసి మంట పెట్టాలి.

కొమ్మల కత్తిరింపు:

చెట్లపై నుంచి రెమ్మలు, కొమ్మలు ఎండిపోతాయి. పండ్లపై గుండ్రటి, గోధుమ రంగు మచ్చలు గుంతలుగా ఏర్పడతాయి. ఇలా ఏర్పడిన రెండు, మూడు రోజుల్లో పండ్లు కుళ్లిపోతాయి. దీన్ని అరికట్టాలంటే ఎండిన రెమ్మలు, కొమ్మలను కత్తిరించాలి. కుళ్లిన పండ్లను తొలగించి, కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములను లీటరు నీటిలో కలిపి కాయ తయారయ్యే సమయంలో 10 నుంచి 15 రోజుల వ్యవధిలో పిచికారి చేయడం వలన కాయకుళ్లును నివారించవచ్చు.

31న 'నవ్యాంధ్రకు నవరత్నాలు' సభ

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు బాలినేని ఆధ్వర్యంలో నిర్వహణ
- పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలి
- డివిజన్ అధ్యక్షుల సమావేశంలో నగర అధ్యక్షుడు శింగరాజు వెంకట్రావు



మాట్లాడుతున్న శింగరాజు వెంకట్రావు

ఒంగోలు అర్బన్:

వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన నవ్యాంధ్రకు నవరత్నాలు సభ ఈ నెల 31న స్థానిక రామనగర్‌లోని సీతారామ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నగర అధ్యక్షుడు శింగరాజు వెంకట్రావు తెలిపారు. ఈ మేరకు స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నవరత్నాల సభ జరుగుతుందన్నారు. నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ కమిటీలు, నియోజకవర్గ నాయకులు సభకి హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కుప్పం ప్రసాద్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.నాగరాజు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కఠారి శంకర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జజ్జర ఆనందరావు, యువజన విభాగం నగర అధ్యక్షుడు కాకుమాను సునీల్‌రాజ్, విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు దాట్ల యశ్వంత్‌వర్మ, సేవాదళ్ నగర అధ్యక్షుడు వల్లెపు మురళి, మైనార్టీ నగర అధ్యక్షుడు మీరావలి, నాయకులు టి.సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కర్ర కొనుగోలులో ఒకే ధర పునరుద్ధరించాలి

- జామాయిల్ కర్రకు తాటతీసి సరఫరా చేయాలనే నిబంధన తొలగించాలి
- జిల్లాలో పేపరు మిల్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోండి
- వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్‌కు విన్నవించిన రైతు సంఘ నాయకులు

ఒంగోలు టూటౌన్: సుబాబుల్, జామాయిల్, సరుగుడు కర్ర కొనుగోలులో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఒకే ధర విధానాన్ని మళ్లీ పునరుద్ధరించాలని జిల్లా రైతు సంఘాల నాయకులు మంగళవారం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ సామ్యూల్ ఆనంద్ కలిసి విన్నవించారు. జీవో నంబర్ 188 ప్రకారం యూకలిప్టస్, సుబాబుల్, సరుగుడు కర్రకు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే ధరను నిర్ణయించి అమలు చేశారన్నారు. దీని వలన రైతులకు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలకు, పేపరు మిల్లులకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. అయితే ఇటీవల ఈ విధానాన్ని తొలగించి ఏ జిల్లాకు ఆ జిల్లాలో ధరలు నిర్ణయించుకోవాలని ప్రభుత్వం ఒక జీవో విడుదల చేశారన్నారు. దీని వలన రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని గుర్తించి రాష్ట్ర వ్యాప్తంగా ఒకే ధర విధానాన్నే తిరిగి కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా రైతు ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అయిన జీవో నంబర్ 143లోని 4వ పాయింట్‌లోని జె.క్లాజును వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ జీవో ఆధారంగా ప్రకాశం జిల్లాకు ప్రకటించిన ఒప్పందంలో యూకలిప్టస్ కర్రకు తాటతీసి సరఫరా చేయాలని అనే నిబంధనను తొలగించాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారానే కొనుగోళ్లు జరిపేలా చర్యలు చేపట్టాలన్నారు. 1999లో మాదిరిగా రివాల్వింగ్ ఫండ్ను మార్కెట్ కమిటీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ ఇంటలిజెన్సీ ఆధారంగా, రైతు ఉత్పత్తి ఖర్చులను పరిగణలోనికి తీసుకొని, పారదర్శకంగా ధరలు నిర్ణయించాలని తెలిపారు. దీని అమలులో ఉల్లంఘనకు పాల్పడిన వారిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గతంలో కర్ర కొనుగోలు చేసి రైతులకు నేటికీ డబ్బు చెల్లించని ఎస్‌పీఎం కంపెనీపై చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు చెల్లించాల్సిన డబ్బును తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి మూడు నెలలకొకసారి యూకలిప్టస్, సుబాబుల్ మార్కెటింగ్ శాఖపై రాష్ట్ర, జిల్లా స్థాయి సమావేశాలు తప్పని సరిగా నిర్వహించాలని కోరారు. సమావేశాలకు రైతు సంఘాల నాయకులను ఆహ్వానించేలా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో పేపరు మిల్లు ఏర్పాటు చేయించేలా చొరవ చూపాలన్నారు. కర్ర కొనుగోలు చేసే పేపరు మిల్లులు, వ్యాపారుల నుంచి ముందుగా బ్యాంకు గ్యారంటీ తీసుకోవాలన్నారు. బ్యాంకు గ్యారంటీలకు మించి కర్ర కొనుగోలు చేసి బకాయిలు పెట్టే మిల్లుల నుంచి నగదు వసూలు చేసి రైతులకు ఇప్పించే బాధ్యత మార్కెటింగ్ శాఖకు అప్పగించాలని డిమాండ్ చేశారు. యూకలిప్టస్, సుబాబుల్ మార్కెటింగ్‌లో పోటీ పెంచడానికి పెద్ద వ్యాపారులకు అనుమతిస్తూ ఇచ్చిన జీవో 493 ని తక్షణమే అమలు చేయాలని కోరారు. కమిషనర్‌ని కలిసిన వారిలో వైఎస్సార్ సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి, ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షుడు చుండూరి రంగారావు, ఆచార్య రంగా కిసాన్ సంస్థ జిల్లా కార్యదర్శి చుంచు శేషయ్య, నల్లమలపు అంజిరెడ్డి, సీహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు రైతుల సమస్యలు వివరిస్తున్న రైతు నాయకులు

జిల్లాలో 6.4 మిల్లీమీటర్ల సగటు వర్షం

ఒంగోలు టౌన్: జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం సగటు వర్షపాతం 6.4 మిల్లీమీటర్లుగా నమోదైంది. ప్రాంతాల వారీగా నమోదైన వర్షపాతం వివరాలు ఈవిధంగా ఉన్నాయి. పామూరు 44.8, కనిగిరి 32.8, రాచర్ల 30, దోర్నాల 28.4, వెలిగండ్ల 25.4, లింగసముద్రం 17.2, యర్రగొండపాలెం 16.6, ఇంకొల్లు 13.6, కందుకూరు 13.2, ముండ్లమూరు 13.2, యద్దనపూడి 12.8, బల్లికురవ 12.4, హనుమంతునిపాడు 11.8, గిద్దలూరు 11, గుడ్లూరు 9.4, అద్దంకి 8.2, జే పంగులూరు 7.4, పర్చూరు 6, ఉలవపాడు 5.4, సీఎస్‌పురం 5.2, కొమరోలు 4.6, అర్ధవీడు 4.2, వలేటివారిపాలెం 3.8, సింగరాయకొండ 3, మర్రిపూడి 3, కంభం 3, బేస్తవారిపేట 2.6, మార్కాపురం 2.2, కారంచేడు 2, కొత్తపట్నం 1.2, చీరాల 1.2, త్రిపురాంతకంలో 1.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఆగస్టులో 107 మిల్లీమీటర్ల సగటు వర్షానికిగాను ఇప్పటి వరకు 108.3 మిల్లీమీటర్లు నమోదైంది.

బ్యాంకింగ్ సంస్కరణలను తిప్పికొట్టాలి

ఒంగోలు టౌన్: సామాన్య ప్రజలకు, ఖాతాదారులకు, బ్యాంకు సిబ్బందికి ఎలాంటి ఉపయోగంలేని బ్యాంకింగ్ సంస్కరణలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. బ్యాంకుల విలీనం పేరుతో ప్రైవేటీకరించి బ్యాంకులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే చర్యలకు వ్యతిరేకంగా తొమ్మిది యూనియన్లు ఐక్యంగా ఒకరోజు సమ్మె చేపట్టడంపట్ల సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

దేశంలో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతాంగానికి రుణ సదుపాయం కల్పించడంలో నిర్లక్ష్యం వహించే బ్యాంకు యాజమాన్యాలు ఎనిమిది లక్షల కోట్ల రూపాయలు పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి బ్యాంకులను నష్టాలకు, దివాళా తీసేందుకు కారణం అవుతున్నాయన్నారు. ఈ చర్యలను బ్యాంకు ఉద్యోగులు ముక్త కంఠంతో వ్యతిరేకించడంపై అభినందించారు. బ్యాంకు బోర్డ్ బ్యూరోను ఏర్పాటుచేసి బ్యాంకుల్లో ప్రభుత్వ వాటాను 50 శాతం లోపు తీసుకురావాలని ప్రభుత్వం దుర్మార్గంగా ఆలోచిస్తోందన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలను విలీనం చేస్తామని చెబుతూ ఉద్యోగులను తొలగించడం, బదిలీలు చేయడం, జీతాలు తగ్గించడం దారుణమన్నారు. ఇలాంటి చర్యలను ఉపసంహరించుకోకుంటే ఉద్యోగులే తగిన గుణపాఠం చెబుతారని చిట్టిపాటి హెచ్చరించారు.

నేడు ప్రకాశం పంతులు జయంతి

దేవరంపాడు(ఒంగోలు రూరల్) : టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా మండలంలోని దేవరంపాడు సమీపంలోని టంగుటూరి ప్రకాశం పంతులు విజయస్థూపాన్ని జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ప్రకాశం పంతులు జయంతిని బుధవారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అలానే స్వాతంత్ర్య సమర యోధులను ఘనంగా సన్మానించనున్నారు. జేసీ వెంట ఒంగోలు తహసీల్దార్ శశికుమార్, ఎంపీడీఓ ఎం.వెంకటేశ్వరావు, ఏపీఓ నాగరాజు, ఏపీఎం విజయకుమారి, ఒంగోలు ఎంఈఓ ఇ.సాల్మ న్‌రాజ్, ఆర్‌అండ్‌బీ ఉన్నతాధికారులు ఉన్నారు.

విద్యార్హత తగ్గింపుపై హర్షం

ఒంగోలు సెంట్రల్ : కారుణ్య నియామకాల్లో విద్యార్హత తగ్గింపు, వద్దనుకున్న వారికి పరిహారాన్ని పెంచిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంఘ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో క్లర్క్‌కు ఇంటర్ విద్యార్హత ఉండగా, దానిని తర్వాత కాలంలో డిగ్రీకి పెంచారన్నారు. అయితే ప్రస్తుతం తిరిగి ఇంటర్‌కు మార్చడం హర్షణీయమన్నారు. సమావేశంలో నాయకులు కె.ప్రకాష్, డి.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

శర్మా కాలేజీ విద్యార్థిని ప్రతిభ

ఒంగోలు : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విడుదల చేసిన ఎంఎస్సీ నాలుగో సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో తమ కాలేజీ విద్యార్థిని ఎస్.స్వరూప 600కు 501 అత్యధిక మార్కులు సాధించినట్లు శర్మా కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. నాలుగో సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో తమ కాలేజీ నుంచి ఎంఎస్సీ ఫిజిక్స్ విభాగంలో 94శాతంమంది ఉత్తీర్ణత సాధించారన్నారు. స్వరూప జిల్లా స్థాయిలో ప్రథమస్థానాన్ని, యూనివర్సిటీ స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కాలేజీ కరస్పాండెంట్ కరువది రాఘవరావు, ఫిజిక్స్ అధ్యాపకులు డాక్టర్ ఎం.ప్రభాకరరావు తదితరులు అభినందించారు.

దంత సంరక్షణపై జాగ్రత్త వహించాలి



ఒంగోలు : దంత సంరక్షణ ప్రతి ఒక్కరు పాటించాలని పేస్ గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. పాఠశాలలో పార్థ డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దంత పరీక్షలు మంగళవారం నిర్వహించారు. కరస్పాండెంట్ శ్రీధర్ దంత సంరక్షణ పట్ల నిర్లక్ష్యం వహిస్తే వచ్చే సమస్యల గురించి వివరించారు. ప్రిన్సిపాల్ దిగ్విజయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అద్దె బకాయిలు ఉంటే కఠిన చర్యలు తప్పవు

- చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం
- కేటాయించిన షాపుల్లోనే వ్యాపారం చేయాలి
- మార్కెట్‌ను పరిశీలించిన ఓఎంసీ అసిస్టెంట్ కమిషనర్ బ్రహ్మయ్య



కొత్త కూరగాయల మార్కెట్‌ను పరిశీలిస్తున్న అసిస్టెంట్ కమిషనర్

ఒంగోలు అర్బన్ :

దామోదర సంజీవయ్య కూరగాయల మార్కెట్ (కొత్త కూరగాయల మార్కెట్)లో షాపులు లీజుకు తీసుకున్న వ్యాపారులు సకాలంలో అద్దెలు చెలించాలని, బకాయిలు ఉన్న వారిపై కఠిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ బ్రహ్మయ్య హెచ్చరించారు. స్థానిక కూరగాయల మార్కెట్‌ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బకాయిలు ఉన్న వారికి నోటీసులు ఇస్తున్నామన్నారు. సకాలంలో అద్దెలు చెల్లించకుంటే చట్టపరంగా చర్యలు తీసుకొని లీజులను రద్దు చేస్తామన్నారు. అదేవిధంగా వ్యాపారులు లీజులకు తీసుకున్న షాపుల్లోనే వ్యాపారాలు చేయాలని, అలా కాకుండా బయట వ్యాపారాలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రెండు రోజుల్లో బయట వ్యాపారాలను తొలగిస్తామన్నారు. కేవలం షాపుల్లోనే అమ్మకాలు జరపాలని, ప్రజలు కూడా షాపులకు వెళ్లి కొనుగోలు చేయాలని చెప్పారు. అద్దె బకాయిలు వసూలు చేసేందుకు కూరగాయలు, పూలు, పండ్లు, చేపలు, మాంసం మార్కెట్లకు విడివిడిగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లని నియమించామన్నారు. ఆయన వెంట ఆర్ఓ శ్రీహరి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు.

బయట వ్యాపారం అడ్డుకుంటే ఆత్మహత్యలే శరణ్యం



బయట వ్యాపారం అడ్డుకుంటే ఆత్మహత్యలే శరణ్యం. షాపుల్లో వ్యాపారాలు జరగక అప్పుల పాలవుతున్నాం, కనీసం తిండికి కూడా ఇబ్బందులు పడే పరిస్థితి. గతంలో బయటి వ్యాపారం తొలగించి కేవలం షాపుల్లోనే వ్యాపారం చేసిన సమయంలో చేసిన అప్పులు ఇంతవరకు తీరలేదు. షాపుల్లో వ్యాపారం చేయడం కష్టంగా ఉంది. అధికారులు సమస్యని అర్థం చేసుకోవాలి.

– భాగ్యం, కూరగాయల వ్యాపారి

స్మార్ట్‌సిటీ ఏర్పాటులో భాగస్వాములు కావాలి

ఒంగోలు అర్బన్ : స్మార్ట్‌సిటీ ఏర్పాటులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని నగరపాలక కమిషనర్ ఎస్.వెంకటకృష్ణ, స్మార్ట్ సిటీ డెవలప్‌మెంట్ సభ్యురాలు రూపరాణి అన్నారు. స్థానిక నగరపాలక కార్యాలయంలో మంగళవారం తోపుడు బండ్ల వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. తోపుడు బండ్లపై అమ్మకాలు జరిపేందుకు ప్రాంతాలను బట్టి జోన్లుగా ఏర్పాటు చేశామని, నిర్దేశించిన జోన్లలో సమయాల ప్రకారం మాత్రమే తోపుడు బండ్లపై వ్యాపారాలు చేయాలని సూచించారు. రెడ్ జోన్లలో తోపుడు బండ్లు ఉండకూడదన్నారు. గ్రీన్‌జోన్‌లలో ఎప్పుడైనా వ్యాపారాలు చేసుకోవచ్చన్నారు. అంబర్ జోన్లలో కేటాయించిన సమయాల్లో మాత్రమే వ్యాపారాలు చేసుకోవాలన్నారు. నగరాన్ని స్మార్ట్ సిటీగా తయారు చేసేందుకు, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా జోన్లను కేటాయించినట్లు తెలిపారు. సమావేశంలో అధికారులు, కార్మిక సంఘాల నేతలు, వ్యాపారులు పాల్గొన్నారు.



సమావేశం నిర్వహిస్తున్న కమిషనర్, స్మార్ట్ సిటీ డెవలప్‌మెంట్ సభ్యురాలు

పి.వి.ఆర్.కె. ప్రసాద్‌కు ఘన నివాళులు

ఒంగోలు కల్చరల్ : హిందూ ధర్మపరిరక్షణ ట్రస్ట్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి దివంగత పి.వి.ఆర్.కె. ప్రసాద్ హైందవ ధర్మ సంరక్షణకు అందించిన సేవలు శ్లాఘనీయమని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సంతపేట సాయి మందిరంలో పివిఆర్‌కె ప్రసాద్ సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ ఏ చంచలరావు, సభ్యులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు, సమరసతా వేదిక నిర్వాహకులు తన్నీరు శ్రీనివాసరావు, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్ కె కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

– విద్యుదాఘాతంతో ఆవు మృతి



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షాక్‌కు గురై చనిపోయిన గోవు

ఒంగోలు క్రైం : విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షాక్‌కు గురై ఆవు చనిపోయిన సంఘటన నగరంలోని భాగ్యనగర్ నాలుగో లైన్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. ఒకేచోట మూడు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయటంతో పాటూ చుట్టూ రక్షణ చర్యలు లేకపోవటంతో ఈ ప్రమాదం జరిగింది. ఇదే ప్రాంతంలో పదిహేను రోజుల్లో రెండు పశువులు విద్యుదాఘాతంతో మృతిచెందాయి. ఐదు రోజుల క్రితం ఒక గోవు చనిపోగా, పదిరోజుల క్రితం ఒక గేదె చనిపోయింది. అదే చిన్నారులు ఆడుకుంటూ అటు వెళితే పరిస్థితి ఏమిటని ప్రజలు భయపడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖాధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కవచాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

తాగునీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

- ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తాం
- ఓఎంసీ కమిషనర్ వెంకటకృష్ణ

ఒంగోలు అర్బన్ : సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు అడుగంటడంతో తాగునీటి సరఫరాకి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు నగరపాలక కమిషనర్ ఎస్.వెంకటకృష్ణ తెలిపారు. ఎస్ఎస్ ట్యాంకుల్లో నీరు తగ్గడంతో నీటి సరఫరా తలసరి 100 లీటర్ల నుంచి 70 లీటర్లకు తగ్గించి 5రోజులకు ఒకసారి సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే నీటిని 32 ట్యాంకర్ల నుంచి 50 ట్యాంకర్లకు పెంచి ప్రతిరోజు 12లక్షల లీటర్ల క్లోరినేటెడ్ నీటిని రూ.60వేలు ఖర్చు చేసి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ట్యాంకర్ల సరఫరా కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2858 నంబర్‌కి ఫోన్ చేయవచ్చని పేర్కొన్నారు. ప్రత్యేక అధికారి అయిన జిల్లా కలెక్టర్ అదనపు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రూ.50లక్షలతో టెండర్‌ని ఆమోదించినట్లు పేర్కొన్నారు. మరో ప్రత్యామ్నాయంగా గద్దలగుంట బావి, రంగరాయుడు చెరువు వద్ద బోరుకు మోటర్లు ఏర్పాటు చేశామన్నారు. మద్దిరాలపాడు వద్ద గుండ్లకమ్మలో పంపుసెట్లు ఏర్పాటు చేసి ట్యాంకర్ల ఫిల్లింగ్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అంతే కాకుండా ప్రతి డివిజన్‌కు ప్రత్యేకంగా ఒక్కొక్క వర్క్ ఇన్‌స్పెక్టర్‌ని నియమించి నీటి సరఫరాను సమీక్షించడం అవసరమైన ప్రాంతాలకు ట్యాంకర్లను పంపడం జరుగుతుందన్నారు. ఇంజినీర్లకు, నీటి సరఫరా సిబ్బందికి సెలవులు రద్దు చేసి వారి వారి పరిధిలో నీటి నిర్వహణ సమగ్రంగా నిర్వహించేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. నగర ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు.

విజేతలకు బహుమతులు అందజేత

ఒంగోలు కల్చరల్ : గాయత్రి ఆధ్యాత్మిక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పింగళి కోదండ రామయ్య ఓరియంటల్ పాఠశాలలో టంగుటూరి ప్రకాశం జీవితంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలను మంగళవారం నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. పాఠశాల ప్రెసిడెంట్ కురుగంటి శ్రీరామ శర్మ, హెచ్ఎం ఆర్.జయశ్రీ, పొన్నూరు వెంకట శ్రీనివాసులు, మైనంపాటి సాయి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) కోసి నదిని 'బిహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
3) గండక్ నదిని 'అసోం దుఃఖదాయని' అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందరబన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

6. కృష్ణానది జన్మస్థానం ఏది?
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

13. జతపరచండి.
జాబితా-I
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అసోం హిమాలయాలు
జాబితా-II
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
1) అసోం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలప్చాలా
3) రావి – రోహ్‌తంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
1) సిక్కిం, అసోం
2) అసోం, మేఘాలయ
3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

20. 'భీమ' దేనికి ఉపనది?
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

21. గోదావరి నదికి మరో పేరు?
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
1) బియాస్ 2) చీనాబ్
3) రావి 4) సట్లెజ్



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంభే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
1) గంగ 2) యమున
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

33. 'లూనీ' నది జన్మస్థానం ఏది?
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నదీ తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజి – కావేరి
4) లుథియానా – సట్లెజ్

35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

37. కింది వాటిలో సరికానిది ఏది?
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్టాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని 'శిహావా' ప్రాంతంలో జన్మిస్తోంది

38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
1) సింధూ 2) యమున
3) గంగ 4) బ్రహ్మపుత్ర

39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బుల్ ఫాల్స్'గా తయారవుతోంది?
1) నర్మద 2) తపతి
3) శరావతి 4) కావేరి

41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
1) గోదావరి 2) గోమతి
3) బ్రహ్మపుత్ర 4) కావేరి

42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
1) గంగ 2) బ్రహపుత్ర
3) యమున 4) గోదావరి

43. కింది వాటిలో సరికానిది ఏది?
1) కోల్‌కతా – హుగ్లీ
2) మధురై – కావేరి
3) ఢిల్లీ – యమున
4) రూర్కెలా – బ్రహ్మణీ

44. అసోంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
1) గోమతి 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) యమున

45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
3) టిబెట్ పీఠభూమి
4) పూర్వాంచల్ పర్వతాలు

46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) తుంగభద్ర

47. కెన్ నది జన్మస్థానం ఏది?
1) బండార్ పుంచ్ శిఖరం
2) జనపావో కొండలు
3) వరాహ పర్వతాలు
4) కైమూర్ కొండలు

48. కింది వాటిలో సరికానిది ఏది?
1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
3) గండక్‌నదిని బిహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు

49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) పెన్నా
3) తపతి 4) నర్మద

50. 'నాళ్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్

51. కింది వాటిలో సరికానిది ఏది?
1) గౌహతి – బ్రహ్మపుత్ర
2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
3) శ్రీరంగపట్నం – పెన్నా నది
4) కటక్ – మహానది

52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) దామోదర్
3) యమున 4) సబర్మతి

53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?
1) బెట్వా 2) చంబల్
3) కోసి 4) యమున

54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
1) నర్మద 2) తపతి
3) యమున 4) దామోదర్

55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
1) కుందేరు 2) సిగిలేరు
3) లోకపావని 4) చెయ్యేరు

56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
1) అలహాబాద్ 2) పాట్నా
3) రుద్ర ప్రయాగ 4) చాప్రా

57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్

58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
1) గంగా 2) సింధు
3) యమున 4) బ్రహ్మపుత్ర

59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
1) పశ్చిమ బెంగాల్
2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
4) ఉత్తరాఖండ్

60. కింది వాటిలో సరైంది ఏది?
1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మా' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$

2. I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$

3. I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$

4. I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$

5. I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$

6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these

7. A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these

8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money did he borrow?
a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000
e) None of these





9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these

10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%

11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these

12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these

13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these

14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these

16. 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these

17. 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these

18. 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these

19. 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***

2. I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***

3. I. $2x^5 (x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***

4. I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x (x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y (5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***

5. I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$ ***Ans: e***

6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
∴ C = 1000
∴ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$ ***Ans: d***

7. A ⇒ $\frac{1}{3}$ rd work in 4 days
A ⇒ total work in
3 × 4 = 12 days.
B ⇒ $\frac{1}{6}$ th work in 3days
B ⇒ total work in
6 × 3= 18 days
C ⇒ half the work in 5 days
C ⇒ total work in
2 × 5 = 10 days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days. ***Ans: c***

8. (4 years) (6 years) (5 years)
8 × 4 + 10 × 6 + 12 × 5
32 + 60 + 60 = 152%
152% ⇒ 12,160
Principle ⇒ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$ ***Ans: a***

9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
∴ 27% ⇒ 3375
Principle ⇒ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$ ***Ans: b***

10. Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \to (1)$
Rajesh $= \frac{\text{Peter}}{3} \to (2)$
By substituing eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal. ***Ans: d***

11. In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let x ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$ ***Ans: a***

12. 2B, 4R, 5G, 1Y
$P(B \text{ or } Y) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$ ***Ans: b***

13. A : B
3 × 4 : 5 × t
Profit ratio = $\frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***

14. Let the cost price of article A = Rs. x
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
∴ x = Rs.500/- ***Ans: c***

15. 6, 7, 16, 51, 208, ?=1045, 6276
(+1)×1, (+1)×2, (+1)×3, (+1)×4, (+1)×5, (+1)×6
∴ ? = (208 + 1) × 5 = 1045 ***Ans: a***


16. 3, 5, 8, 12, 17, ? = 23, 30
+2, +3, +4, +5, +6, +7
∴ ? = 17 + 6 = 23 ***Ans: e***

17. $1 \Rightarrow 1^3$, $8 \Rightarrow 2^3$, $27 \Rightarrow 3^3$,
$64 \Rightarrow 4^3$, $? = 5^3 \Rightarrow 125$
$216 \Rightarrow 6^3$, $343 \Rightarrow 7^3$
∴ ? = 5^3 = 125 ***Ans: c***

18. 4, 6, 12, ?=30, 90, 315, 1260
×1.5, ×2.0, ×2.5, ×3.0, ×3.5, ×4
∴ ? = 12 × 2.5 = 30 ***Ans: d***

19. 18, 21, 16, 23, 12, 25, ?=8
+3, -5, +7, –11, +13, –17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
∴ ? = 25 – 17= 8 ***Ans: b***

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?


ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి-విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి-విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి


పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మల్లో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



సెల్ఫీ విత్ గణేశ



వినాయక చవితి వచ్చేస్తోంది. బొజ్జ గణపయ్య పండుగంటే ఎలా ఉండాలి. ఇక ఊరు వాడా వేడుకలతో అదిరిపోవాలి. ఇప్పుడు సెల్ఫీల ట్రెండ్ నడుస్తోంది కదా.. అలాంటి వారి కోసమే 'సెల్ఫీ విత్ గణేశ'. మీ ఇంట్లోనో, మీ కాలనీ గణేశ్ మండపంలోనో కొలువైన గణేశుడితో మీకు నచ్చిన విధంగా సెల్ఫీ తీసుకొని మాకు వాట్స్ యాప్ చేయండి. అయితే అవి రసాయన అవశేషాలు లేని విగ్రహాలై ఉండాలి సుమా. పర్యావరణానికి హాని కలిగించని పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలతో దిగిన సెల్ఫీలకే ప్రాధాన్యం. ప్రతి రోజూ మీరు పంపే వాటిలో బెస్ట్ సెల్ఫీలను 'సాక్షి' దినపత్రికలో ప్రచురిస్తాం. మీ ఫోన్ నంబరుతోపాటు, పేరు, చిరునామా పంపడం మరవద్దు.

WhatsApp
వాట్స్‌యాప్ నంబర్:
9010203645

జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎస్‌బీసీ విద్యార్థిని

ఒంగోలు: జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు సాయిబాబా సెంట్రల్ స్కూల్ విద్యార్థిని శ్రావణి ఎంపికైందని పాఠశాల ప్రిన్సిపాల్ రమణయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17 నుంచి 20వతేదీ వరకు కడపలోని మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో తమ పాఠశాల నుంచి బాలికల విభాగంలో ఐదుగురు, బాలుర విభాగంలో ఇద్దరు పాల్గొన్నారన్నారు. వారిలో 9వ తరగతి విద్యార్థిని శ్రావణి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

చిన్నారుల ప్రతిభకు పట్టం

SAKSHI arena one School fest
Brought to you by Dukes Waffy
Associate Sponsor DELHI PUBLIC SCHOOL

త్వరలో 'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'

రిజిస్ట్రేషన్లకు గడువు సెప్టెంబర్ 10

స్కూల్ విద్యార్థులారా! మీలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు చక్కటి అవకాశాన్ని 'సాక్షి' కల్పిస్తోంది. చదువుతో పాటు, క్రీడలు, సృజనాత్మక అంశాల్లో మీ టాలెంట్‌ను నిరూపించుకోవచ్చు.'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'లో మీ సామర్థ్యాన్ని ప్రదర్శించవచ్చు. అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, మిమ్మల్ని ప్రపంచానికి సాక్షి పరిచయం చేస్తుంది. ముందుగా మీరు చేయాల్సిందల్లా జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రదర్శన ఇవ్వడమే. ఆపై రాష్ట్ర స్థాయిలో పోటీ పడతారు. విజేతలకు మెడల్స్/ట్రోఫీలతో పాటు పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తారు. ఒక్కో పోటీ అంశానికి సోలో/ గ్రూప్‌ని బట్టి రూ. 50 నుంచి 1000 వరకు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

పోటీలు

సాక్షి ఇండియా స్పెల్‌బీ, మ్యాథ్ బీ

SAKSHI INDIA SPELL BEE 2017 · SAKSHI MATH BEE 2017

ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులు అర్హులు. ఈ పోటీలు నాలుగు కేటగిరీలుగా జరుగుతాయి. మొదటి విజేతకు గోల్డ్‌మెడల్‌తో పాటు రూ. 15 వేలు, ద్వితీయ విజేతకు రజత పతకంతో పాటు రూ. 10 వేలు, తృతీయ విజేతకు కాంస్య పతకంతో పాటు రూ. 5 వేలు నగదు అందజేస్తారు.

- క్రియేటివ్ ఎరీనా - 'పోస్టర్ మేకింగ్'
- లిటరరీ - 'ఆర్టికల్ రైటింగ్, హ్యాండ్ రైటింగ్, ఎల్లోకేషన్
- ఫైన్ ఆర్ట్స్ - 'పెయింటింగ్'
- పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ - 'డ్యాన్స్ (సోలో/గ్రూప్)', సింగింగ్
- స్పోర్ట్స్ - 'క్రికెట్ (టీమ్), క్యారమ్స్ (సింగిల్/డబుల్స్), చెస్, బాడ్మింటన్ (సింగిల్/డబుల్స్), టేబుల్ టెన్నిస్ (సింగిల్/డబుల్స్)

రిజిస్ట్రేషన్, మరిన్ని వివరాలకోసం...

Ongole SAKSHI OFFICE, METLA VENKATA SUBBAIAH STREET, C R P QUARTERS ROAD, DEVUDU CHERUVU, NEAR MUNICIPAL OFFICE, ONGOLE.
Murthy 9010202856 కు కాల్ చేయవచ్చు.

రేపు ఏపీఎల్‌టీ సమావేశం

ఒంగోలు:

అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ లెక్చరర్లు, టీచర్ల (ఏపీఎల్‌టీ) సమావేశం ఈనెల 24న స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయం ఎదురుగా ఉన్న రూట్స్ సెంటర్ ఫర్ ఇంగ్లిషులో నిర్వహిస్తున్నట్లు ఏపీఎల్‌టీ ప్రతినిధులు దారా మోహన్ రావు, డాక్టర్ ఎన్.రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2017 ఏప్రిల్‌లో జరిగిన డిగ్రీ పరీక్షల మూల్యాంకనం నిధులు నాలుగు నెలలు గడిచినా విడుదల కానందున పోరాట కార్యాచరణకు సంసిద్ధం అయ్యేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఏపీఎల్‌టీ ప్రతినిధులంతా తప్పక సమావేశానికి హాజరుకావాలని కోరారు.

సీసీఎస్ పోలీస్ స్టేషన్ మార్పు

ఒంగోలు టూటౌన్ పోలీస్ స్టేషన్‌పైన ఏర్పాటు



కొత్తపట్నం బస్టాండ్‌లోని సీసీఎస్ పోలీస్‌స్టేషన్

ఒంగోలు క్రైం: సెంట్రల్ క్రైం పోలీస్ స్టేషన్ (సీసీఎస్)ను ప్రస్తుతం ఉన్న కొత్తపట్నం బస్టాండ్ సెంటర్ నుంచి మంగళవారం మార్చారు. సీసీఎస్‌ను ప్రస్తుతం ఒంగోలు టూటౌన్ పోలీస్ స్టేషన్ భవనం పైకి మార్చారు. కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లో ఉన్న పాత సీసీఎస్ భవనాన్ని కూలగొట్టనున్నారు. దాని స్థానంలో మోడల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని నిర్మించనున్నారు. అందుకోసం గతంలో రాష్ట్ర డీజీపీ నండూరి సాంబశివరావుతో పాటు గుంటూరు రేంజ్ ఐజీ ఎన్.సంజయ్‌లు అనేక సార్లు సర్వే కూడా నిర్వహించారు.

SAKSHI MEDIA GROUP www.sakshi.com

'సాక్షి' ఆధ్వర్యంలో భీమవరంలో క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక

భీమవరం: క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక సెప్టెంబర్ 3వ తేదీన భీమవరంలోని శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా సమితి, A.S.R. నగర్, భీమవరంలో నిర్వహించనున్నారు. క్షత్రియ సామాజిక వర్గంలో వివాహ సంబంధాలు చూసుకోవడం సులభతరం చేయడానికి ఈ పరిచయ వేదిక మీకు ఎంతో ఉపయోగకరం. తమ పిల్లల వివాహ సంబంధాల కోసం ఈ వేదికలో పాల్గొనాలనుకునే తల్లిదండ్రులు ఆగస్టు 29వ తేదీలోపు సాక్షి కార్యాలయంలో వధూవరుల వివరాలు, ఫొటోతోపాటు రూ. 1300/-లు చెల్లించి నమోదు చేసుకోవలెను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి వధూవరుల ఫొటో, వివరాలతో ఉన్న CD అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబరు: 9010203717.



నీ బాట పూదోట!

రంగ స్థలంపై తిరుగు లేదు..

టంగుటూరి ప్రకాశం చిన్నతనంలోనే నటునిగా గుర్తింపు పొందారు. రాజమండ్రిలో చదువుతున్న సమయంలో పలు నాటకాల్లో నటించారు. తన గురువైన ఇమ్మానేని హనుమంతరావు నాయుడు కూడా పలు నాటకాల్లో పాల్గొన్నారు. చిలకమర్తివారి గయోపాఖ్యానంలో చిత్రలేఖగా, పారిజాతాపహరణంలో సత్యభామగా, సారంగధరలో రత్నాంగిగా, నలదమయంతి నాటకంలో దమయంతిగా నటించి మెప్పు పొందారు. కీచకవధ, ద్రౌపదీ పరిణయంవంటి నాటకాల్లో పలు పాత్రలు ధరించారు. ఒడిషాకు చెందిన శ్యామసుందర రాజగురు ప్రకాశం నటనకు మెచ్చి ఆయనకు 'రంగస్థల నక్షత్రం'అనే బిరుదును ప్రదానం చేశారు. అమలాపురంలో ప్రదర్శించిన గయోపాఖ్యానం నాటకంలో ప్రకాశం చిత్రలేఖ పాత్రతోపాటు అర్జునుని పాత్రకూడా రసవంతంగా పోషించి ప్రేక్షకులను అలరించారు.


ప్రకాశం నివసించిన ఐలాండ్ విల్లా

ఒంగోలులో తీపి గుర్తు

స్థానిక బాలాజీరావుపేటలో ప్రస్తుతం ఒక ప్రైవేట్ కళాశాల వెలసిన ప్రదేశంలో కొన్ని దశాబ్దాల క్రితం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం గారి సొంత భవనం ఐలాండ్ విల్లా నిర్మించారు. ఇక్కడా చాలా కాలం ఉన్నారు. జాతీయ విద్యాలయాన్ని కూడా నిర్వహించారు. ఐలాండ్ విల్లా అంటే ఆయనకు ఎంతో ఇష్టం. స్వాతంత్ర్య సమరంలో తన ఆస్తులను పోగొట్టుకోగా అందులో ఐలాండ్ విల్లా కూడా చేరింది. తరువాత ఆ భవనం పలు చేతులు మారింది. ప్రస్తుతం ఆ స్థలంలో ఒక ప్రైవేట్ కళాశాల నిర్మించినా గోడకు ఉన్న ఐలాండ్ విల్లా అనే శిలా ఫలకం మాత్రం నేటికీ గత చరిత్రను గుర్తు చేస్తూనే ఉంది.

ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా..


తొలుత టంగుటూరి ప్రకాశం నాటి రాజాజీ మంత్రివర్గంలో రెవెన్యూ శాఖ మంత్రిగా పనిచేశారు. తరువాత ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రయ్యారు. 1953 అక్టోబరు 1న కర్నూలు రాజధానిగా ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్య మంత్రిగా వ్యవహరించి రాష్ట్రాభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. 1955లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఒంగోలు ఎమ్మెల్యేగా గెలిచారు. పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలతో నిత్యం సంబంధాలు కొనసాగిస్తూ ప్రజల మనిషిగా పేరొందిన ప్రకాశం 1957 మే 20న మరణించారు.

ప్రకాశం జిల్లా ఏర్పాటు

1970 ఫిబ్రవరి 2న ఒంగోలు జిల్లా ఏర్పాటైంది. కాగా 1972 మే నెలలో టంగుటూరి ప్రకాశం శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఒంగోలు జిల్లాను ప్రకాశం జిల్లాగా మార్పు చేశారు. రాష్ట్రంలో ఒక వ్యక్తి పేరుతో జిల్లా ఏర్పాటు కావడం ప్రకాశంతోనే ప్రారంభమైంది. ప్రకాశం భవనం ముందు భాగంలో ప్రకాశం పంతులు కాంశ్యవిగ్రహాన్ని అప్పటి రాష్ట్ర గవర్నర్ కె.సి అబ్రహం ఆవిష్కరించారు. ప్రధాన పరిపాలనా భవనానికి ప్రకాశం భవనం అనే పేరు పెట్టారు.

అది బ్రిటిష్ నిరంకుశ పాలనా సమయం
ఈ గాలి మనది.. నీరు మనది.. నేల మనది
కానీ పెత్తనం తెల్ల దొరలది..
అన్నిటికీ పన్ను కట్టాలి..
చివరకు ఉప్పుకు కూడా!
అందుకే ఓ తెలుగు గుండె మండింది
ఒంగోలు జిల్లా తేజం
నారసింహ అవతారం ఎత్తింది
సింహమై గర్జించింది.. వలస పాలకుల తుపాకీ
బుల్లెట్లకు వణుకు పుట్టించింది
...
ప్రకాశం.. నిత్యం జిల్లా ప్రజల నాలుకలపై
నాట్యం చేసే
ఈ పేరు టంగుటూరి ప్రకాశం పంతులుది
దేశంకోసం తన సర్వస్వం త్యాగం చేశారు
ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా
సేవలందించి తనువు చాలించారు.
నేడు ఆయన జయంతి
ఒక్కసారి ఆ అమరవీరుడ్ని తలచుకొని
నివాళులర్పిద్దాం!

–ఒంగోలు కల్చరల్



నిస్వార్థ, నిరుపమాన దేశభక్తి యోధునిగా, గొప్ప పాలనా దక్షునిగా, ప్రజాహృదయ విజేతగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం చరిత్రలో నిలిచిపోయారు. ఒంగోలుకు సమీపంలోని వినోదరాయునిపాలెంలో తన మేనమామ ఇంట 1872 ఆగస్టు 23న గోపాలకృష్ణయ్య, సుబ్బమ్మ దంపతులకు ఆయన జన్మించారు. వల్లూరు, ఒంగోలు, రాజమండ్రి, ఇంగ్లాండ్‌లలో ప్రకాశం విద్యాభ్యాసం సాగింది. సైమన్ కమిషన్ రాక సందర్భంగా మద్రాసులో ప్రకాశం చూపిన సాహసం ప్రజల హృదయాల్లో నిలిచిపోయింది.

- స్వాతంత్ర్యోద్యమంలో సర్వం త్యాగం చేసిన ప్రకాశం
- దేవరంపాడుతో ఆయన అనుబంధం శాశ్వతం
- నేడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం 146వ జయంతి

బిలియర్డ్స్ టేబుల్ బహూకరణ..

టంగుటూరి ప్రకాశం పంతులు తన గురువైన ఇమ్మానేని హనుమంతరావు నాయుడు జ్ఞాపకార్థం 1938 మార్చి 8న బిలియర్డ్స్ టేబుల్‌ను స్థానిక సి.వి.ఎన్ రీడింగ్ రూంకు బహూకరించారు. ఒంగోలులో మిగిలి ఉన్న ప్రకాశం ఆనవాలు ఈ బిలియర్డ్స్ టేబుల్ ఒక్కటే. సివిఎన్ రీడింగ్ రూం అధ్యక్షునిగా కూడా ప్రకాశం కొంతకాలం వ్యవహరించారు.

సంకల్పం నెరవేరలేదు..

రాజమండ్రి మున్సిపల్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కాలంలో ప్రకాశంకు ఒక కోరిక కలిగింది. కవిత్రయంగా పేరొందిన నన్నయ్య, తిక్కన, ఎర్రనల విగ్రహాలతోపాటు భాగవతకర్త పోతన విగ్రహాన్ని రాజమండ్రిలో ఏర్పాటు చేయించాలని ఆయన ఆకాంక్షించారు. అయితే తరువాత ఆయన జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలు , స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనవలసి రావడం, నిరంతర రాజకీయాలు అందుకు అవరోధంగా నిలిచాయి. ఈ విషయాన్ని ఆయన తన స్వీయచరిత్రలో అక్షర బద్ధం కూడా చేశారు. ప్రకాశం అభిమానులైనా పూనుకుని ఆ విగ్రహాలను రాజమండ్రిలో ఏర్పాటు చేస్తే ఆయన కల నెరవేరుతుంది.

ఉప్పు సత్యాగ్రహానికి వేదికగా..

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం ధైర్యసాహసాలు, త్యాగ చరితకు సజీవ తార్కాణం దేవరంపాడు. ఒంగోలు మండలంలోని దేవరంపాడు గ్రామం ఉప్పు సత్యాగ్రహంతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. మహాత్మాగాంధీ 1930లో ప్రారంభించిన ఉప్పు సత్యాగ్రహంలో ప్రకాశం, ఆయన భార్య హనుమాయమ్మ పాల్గొన్నారు. ఉప్పు రాజుగా పేరొందిన సాగి విజయరామరాజు తదితరులు తమ పౌరుషప్రతాపాలను, దేశభక్తిని చాటిచెప్పారు. కాగా నాడు కనపర్తిలో నాణ్యమైన ఉప్పు పండడంతోపాటు అక్కడ ప్రభుత్వ గోదాములు ఉండటంతో సత్యాగ్రహులు వాటిపై దాడి చేశారు. ఈ సమయంలో దేవరంపాడులోని ప్రకాశం పంతులుకు చెందిన భవనాన్ని వారు శిబిరంగా ఉపయోగించుకున్నారు. ఉప్పు సత్యాగ్రహం విజయవంతమైనందుకు గుర్తుగా అక్కడ 1935 నవంబరు 21న అప్పటి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్రప్రసాద్ విజయ స్థూపాన్ని ఆవిష్కరించారు. ఆ సందర్భంగా ప్రకాశం తనకు గల భవనాన్ని, పొలాన్ని ట్రస్టుకు దానంగా ఇచ్చారు. అలాగే గ్రంథాలయోద్యమానికి కూడా ప్రకాశం తన తోడ్పాటునందించారు.


ప్రకాశం బహూకరించిన బిలియర్డ్స్ టేబుల్

తుపాకులకు గుండె చూపారు


విజయ స్థూపం

ప్రకాశం పంతులు నాటి స్వాతంత్ర్య సమరంలో ధీశాలిగా గుర్తింపు పొందారు. సైమన్ కమీషన్ మద్రాసు వచ్చినప్పుడు సైమన్ గోబ్యాక్ అంటూ దేశీయులు నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో బ్రిటిష్ కాల్పుల్లో ఒక యువకుడు చనిపోవడంతో మృతదేహాన్ని తీసుకురావడానికి ఎవరూ ముందుకు రాలేదు. దీంతో ప్రకాశం పంతులు కదిలారు. ఓ సైనికుడు తుపాకీతో కాల్చబోగా ప్రకాశం తన ఛాతీపై ఉన్న చొక్కాను విప్పి 'కాల్చండిరా' అంటూ ముందుకెళ్లారు. ఆనాటి సంఘటన దేశంలోని యువకుల్లో ఉత్తేజాన్ని నింపింది. టంగుటూరి ప్రకాశం పంతులుకు ఆంధ్రకేసరి అనే బిరుదు తెచ్చిపెట్టింది. కృష్ణా పత్రిక సంపాదకుడు ఎం.కృష్ణారావు, వెంకటనరసింహం పంతులు ఆంధ్రకేసరి అనే బిరుదు అధికారికంగా ప్రదానం చేశారు. న్యాయవాదిగా ప్రకాశం కూడబెట్టిన సొమ్మంతా స్వాతంత్ర్య ఉద్యమం కోసమే ఖర్చు చేశారు. వృద్ధాప్యంలో దేవరంపాడు చేరుకొని గుండ్లకమ్మ నది ఒడ్డున చిన్న కుటీరం నిర్మించుకొని గడిపారు. ఇది గమనించిన దేవరంపాడు రాజుల కుటుంబాలు, స్వాతంత్ర్య సమర యోధులు 10 ఎకరాల మామిడి తోటను ఆయనకు బహుమానంగా ఇచ్చారు. ఇక్కడే ఏకశిల విజయ స్థూప నిర్మాణం జరిగింది.



VILLAGE
REPUBLIC
T. PRAKASAM
PRAJA PATRIKA
ప్రజాపత్రిక


ప్రకాశం నిర్వహించిన పత్రిక



ఈవినింగ్ రాగా!

అటు అమెరికాలో నిన్న సూర్యుడు నల్లబడ్డాడు. దాదాపు 100 ఏళ్ల తరువాత గ్రహణం దెబ్బకు మూతి ముడుచుకున్నాడు. వెంటనే తేరుకున్నాడు. వయా జపాన్ ఇండియాకి వచ్చేశాడు. నెమ్మదిగా ఒంగోలును తాకాడు. మళ్లీ చీకటి పడే వేళొచ్చింది. ముందుగా సాయం సంధ్యవేళ పలకరించింది. ఇంకేం నిన్నటి అవమానం మరచిన భానుడు మళ్లీ తేరుకుని తన అందాలను ఒంగోలు నగరంపై వెదజల్లాడు. ఆరంజ్ రంగులో అబ్బుర పరిచాడు. ఈ దృశ్యాలను 'సాక్షి' కెమెరామేన్ క్లిక్‌మనిపించాడు.





'ప్రకాశం' ఆత్మకు అవమానం


హడావుడిగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు


ప్రధాన రోడ్డుకు అడ్డుగా ఉన్న ఇసుక దిబ్బలు

- గ్రామాభివృద్ధికి ఇచ్చిన హామీల అమల్లో అలసత్వం
- జయంతి రావడంతో హడావుడిగా పనులు
- నేడు వినోదరాయునాపాలెంలో జయంత్యుత్సవాలు

నాగులుప్పలపాడు: ప్రకాశం పంతులు నడిచిన నేల పాలకుల గారడీ హామీలతో మూగగా రోదిస్తోంది. ఆయన జయంత్యుత్సవాలను అధికారికంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో నాగులుప్పలపాడు మండలం వినోదరాయునిపాలెం గ్రామంలో మూడేళ్లుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు పరకాల ప్రభాకర్ కూడా హాజరవుతున్నారు. స్మార్ట్ గ్రామంగా తీర్చి దిద్దుతామని, నిధులు అధికంగా వెచ్చించడంతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ నిర్మిస్తామని హామీలు ఇచ్చారు. ప్రకాశం పంతులు మ్యూజియం ఏర్పాటు చేసి పాఠశాల ఆవరణలో ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ సలహాదారునితో పాటు జిల్లా కలెక్టర్, మంత్రులు చెబుతూనే ఉన్నారు.

అసంపూర్తిగా..

బుధవారం ప్రకాశం పంతులు 146వ జయంతి కార్యక్రమాలు గ్రామంలో నిర్వహించడానికి సన్నాహలు చేస్తున్నారు. అయితే వారి హామీలు గుర్తుకొచ్చినట్లున్నాయి. అందుకే వారం నుంచి హడావుడిగా ఉపాధి పథకం నిధులతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఇవి కూడా పాఠశాలకు వెళ్లే మార్గంలోనే ఏర్పాటు చేశారు. జయంత్యుత్సవాల పేరుతో క్యూరింగ్ కాకుండానే కట్టలు తొలగిస్తున్నారు. దీనిని బట్టి ఆ రోడ్లు ఎంత నాణ్యతతో వేశారో ఇట్టే అర్థమవుతోంది. ఈ నిర్మాణాల మధ్య గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. వీటిని సరి చేయడానికి చాలా కాలం పడుతుంది. ప్రహరీ గురించి ప్రశ్నలు వస్తాయనే ఉద్దేశంతో తాత్కాలికంగా పిల్లర్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం అయిన తరువాత ఈ నిర్మాణం ఎంత మేర సాగుతుందో, దీనిని పర్యవేక్షణ ఏమౌతుందోనని గ్రామస్తులకు అనుమానంగానే ఉంది.

విగ్రహం లేదా?


పాఠశాల ఆవరణలో పంతులు గారి కాంస్య విగ్రహ ఏర్పాటుకు గత ఏడాది జయంతి కార్యక్రమాల్లోనే ఒంగోలు డెయిరీ చైర్మన్ చల్లా శ్రీనివాస రావు లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు. అయితే మంగళవారం సాయంత్రానికి కూడా కాంస్య విగ్రహ ఏర్పాటుకు పనులు పూర్తి కాలేదు. ప్రకాశం పంతులు స్మారకం మ్యూజియం ఏర్పాటు గురించి ఇంత వరకు ఊసే లేదు. హడావుడిగా పనులు చేస్తుండటంతో గ్రామంలోకి ప్రవేశించే ప్రధాన మార్గం పక్కన ఇసుక, కంకర డంపింగ్ ఏర్పాటు చేశారు. మూడేళ్లుగా ఇస్తున్న హామీలు ఎప్పటికి పూర్తి అవుతాయో చూడాల్సిందే.


వినోదరాయునిపాలెంలో ఐ.టి.ఐ కాలేజీ, మహిళా శిక్షణ ప్రాగణం రూపొందిస్తామని.. పర్యాటక కేంద్రంగాను మారుస్తామని కూడా పాలకులు హామీలు ఇచ్చారు. అయితే అసలు విజయ స్థూపం దగ్గరకు వెళ్లేం దుకు ఉన్న మార్గం అధ్వానంగా ఉంది. వర్షం వస్తే నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.


ప్రహరీ లేని వినోదరాయునిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల


మంగళవారానికి కూడా తొలగించని పాఠశాలకు వెళ్లే రోడ్డుపై నీరు

ఆనంద హిమాలయం!


హిమాలయాల్లో పకృతి సొగసు..


మంచికంటి వెంకటేశ్వర రెడ్డి

ఒంగోలు కల్చరల్: విజయవాడ యూత్ హాస్టల్ ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి 15 వరకు శ్రీనగర్‌తో పాటు సింధూ నది పుట్టుక స్థానం, హిమాలయాల సందర్శన సాహస యాత్ర చేపట్టారు. దీనిలో స్థానిక శాంతివనం విద్యాసాంస్కృతిక సంస్థ కన్వీనర్, పి. గుడిపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ప్రముఖ నవలా రచయిత మంచికంటి వెంకటేశ్వర రెడ్డి కూడా పాల్గొన్నారు. శ్రీనగర్‌లో జగద్గురు ఆదిశంకరాచార్యులు నిర్మించిన శివాలంయంతో పాటు సింధూ నది పుట్టుక స్థానం, హిమాలయాల్లోని పురాణ ప్రాశస్త్యం కలిగిన సరస్సులు, లోయలు తదితర ప్రాంతాలను సభ్యులు సందర్శించారు. 14 వేల అడుగుల ఎత్తైన పర్వతాలను అధిరోహించారు. అద్భుత ప్రకృతి సౌందర్యాన్ని తనలో దాచుకున్న హిమాలయాలను, అక్కడి వింతలు.. విశేషాలను చూసిన తరువాత భారత దేశం ఎంతటి మహోన్నతమైనదో తెలిసివచ్చిందని మంచికంటి మంగళవారం 'సాక్షి'తో పేర్కొన్నారు. ఈ సాహస యాత్ర తన జీవితంలోనే మరపురాని అనుభూతిని పంచిందన్నారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి సాహస యాత్రల్లో పాల్గొని భారత దర్శనం చేయాలని కోరారు.